


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 123 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 13-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ప్రశ్నించే గొంతులను రాష్ట్రంలో లేకుండా చేసే కుట్ర'



- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమని, ఎలాంటి అరెస్టు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కోరుముట్ల శ్రీనివాసులు ప్రశ్నించారు.
- తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన కోరుముట్ల.. కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.
- 'చర్చా వేదికలో జరిగిన విషయాలను సాక్షి టీవీకి, వైఎస్ఆర్ సీపీకి రుద్దే ప్రయత్నం చేసారు. మిగతా 2లో

# మేం భయపడం.. ఎలాంటి విచారణకైనా సిద్ధం

## సిట్ ఆఫీసుకు నేనే వస్తా!: చెవిరెడ్డి

తన అనుచరులను పోలీసులు తీసుకువెళ్లి వేధిస్తున్నారన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

మద్యం కేసులో తన పేరు చెప్పించాలని చూస్తున్నారని మండిపడ్డ చెవిరెడ్డి

అరెస్టుకు తాను సిద్ధం అయితే భవిష్యత్తులో వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిక



తిరుపతి: కూటమి ప్రభుత్వం అమాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపుతోందని.. మిగతా 2లో

### జాతీయ మహిళా కమిషన్

# నిర్ణయం అభినందనీయం

## కన్నతల్లి, చెల్లిని రోడ్డుకీడ్చి, కోర్టుకు లాగారు

అమరావతి మహిళలపై వీవీఆర్ కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు

జాతీయ మహిళా కమిషన్, ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు మంత్రి లోకేశ్ ప్రశంసలు

కృష్ణంరాజుపై తక్షణ విచారణ, కఠిన చర్యలకు ఎన్‌సీడబ్ల్యూ ఆదేశం

మహిళల త్యాగాలను అవమానించడం నేరంతో సమానమన్న లోకేశ్

బాధితులకు సత్వర న్యాయం జరగాలని డిమాండ్



అమరావతి మహిళలపై సాక్షి చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ మిగతా 2లో

# సజ్జల మూర్ఖుడిలా మాట్లాడారు




- జగన్ దగ్గర సొంత చెల్లికే మర్యాద లేదు
- రాష్ట్రంలో మహిళలను ఇంకేం గౌరవిస్తారు?
- అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. మిగతా 2లో

# నేరగాళ్లకు వణుకు పుట్టాలి

## పోలీసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

## స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా...

## గంజాయి ముఠాల అణచివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ

## మహిళలపై నేరాల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

## గత ప్రభుత్వంలో నేరగాళ్లపై నియంత్రణ కొరవడింది

అనంతపురం ఘటనలపై తీవ్ర ఆవేదన, నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, గంజాయి ముఠాల ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని, వంద శాతం మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు.

సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇతర ఉన్నతాధికారులతో శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు.

ఏడాదిలో గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో జీఎస్‌డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించి 8.21 శాతం వృద్ధిరేటుతో దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో, తలసరి ఆదాయ వృద్ధిలో మూడోస్థానంలో నిలిచినట్లు కేంద్ర గణాంకాలు- కార్య క్రమాల అమలు శాఖ ఎంవోఎస్‌పీఐ వెల్లడించడం అంటే వేగంగా రాష్ట్రం రెండంకెల దిశగా దూసుకెళుతుంది అనడానికి రుజువు.

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, గంజాయి ముఠాల ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని,



### రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై

# దాడులు అప్రజాస్వామికం

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం

మహిళల గౌరవం పేరుతో టీడీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ

చంద్రబాబు, బాలకృష్ణ గత వ్యాఖ్యలను గుర్తుచేసిన జగన్

హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు యత్నం అంటూ విమర్శలు



రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ మిగతా 2లో

# రైతులకు డబ్బులు ఇప్పించాలి




- గద్వాల జిల్లాలో రైతులను మోసం చేస్తున్న సీడ్ కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.
- రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలన్నారు.

గద్వాల జిల్లాలో రైతులను మోసం చేస్తున్న సీడ్ కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మిగతా 2లో

### ఫోన్ లిఫ్ట్ చేసి హలో కాదు...

# జై తెలంగాణ అనాలి

## ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటుపడింది

## ప్రతి బోనం మీద జై తెలంగాణ నినాదం రాయాలి

ఫోన్ లిఫ్ట్ చేసి.. హలో అనే బదులు జై తెలంగాణ అని అనాలంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ జాగృతి కార్యాలయంలో . కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఒకప్పుడు తెలుగు సినిమాలలో.. తెలంగాణ భాష యాస అంటే అవహేళనగా చూసేవారని ఫైర్ అయ్యారు. కానీ ఇప్పుడు తెలంగాణ భాష యాస లేకుండా సినిమా అసలు హిట్ కావడం లేదని సెటైర్లు పేల్చారు.

అంతలా తెలంగాణ భాష జనాల్లోకి వెళ్లిందని వివరించారు.

ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . జై తెలంగాణ అన్న నినాదం చేయలేకపోతున్నాడని నిప్పులు చెరిగారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. పరిస్థితి వేరేలా ఉండేదని వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. "ప్రభుత్వం నిర్ణయంతో విద్యార్థులు, చిరుద్యోగులపై ఆర్థిక భారం పడుతుంది. ఈ పెంపుతో ఒక్కో ప్రయాణికుడిపై నెలకు దాదాపు రూ.300కిపైగా భారం పడుతుందని అంచనా. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడింది

ఫోన్ లిఫ్ట్ చేసి.. హలో అనే బదులు జై తెలంగాణ అని అనాలంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ మిగతా 2లో

### పాకిస్తాన్‌పై యుద్ధంలో

# దేశం సాధించింది ఏంటి?



- కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, బీజేపీపై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ కామెంట్స్ చేశారు.
- పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని అన్నారు. మిగతా 2లో

## సైన్యాన్ని పంపించకుంటే.. లాస్ ఏంజెలెస్ కాలి బూడిదయ్యేది

అక్రమ వలసదారుల అరెస్టుతో అగ్గి రాజుకున్న లాస్ ఏంజెలెస్ నగరంలో నిరసనల పర్వం నాలుగోరోజు కొనసాగుతోంది.



అక్రమ వలసదారుల అరెస్టుతో అగ్గి రాజుకున్న లాస్ ఏంజెలెస్ నగరంలో నిరసనల పర్వం నాలుగోరోజు కొనసాగుతోంది. ఈ అల్లర్లను అణచివేసేందుకు నేషనల్ గార్డులను మోహరించడాన్ని మిగతా 2లో

## స్కూల్లో ఘోరం.. తోటి విద్యార్థులపై కాల్పులు, 11 మంది మృతి

ఆస్ట్రియా దేశం గ్రాజ్ నగరంలో ఘోరం జరిగింది. బోర్గ్ డ్రైయర్షుట్సెన్గాసే హై స్కూల్లో ఓ విద్యార్థి తోటి విద్యార్థులపై కాల్పులకు తెగబడ్డాడు.



గ్రాజ్: ఆస్ట్రియా దేశం గ్రాజ్ నగరంలో ఘోరం జరిగింది. బోర్గ్ డ్రైయర్షుట్సెన్గాసే హై స్కూల్లో ఓ విద్యార్థి తోటి విద్యార్థులపై కాల్పులకు తెగబడ్డాడు. ఈ దారుణంలో 11 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా 2లో

## సైన్యాన్ని పంపించకుంటే.. లాస్ ఏంజెలెస్ కాలి బూడిదయ్యేది

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్థించుకున్నారు. ఒకవేళ మెరైన్స్‌తోపాటు ఇతర సైనిక బలగాలను పంపించకుంటే ఆ నగరం కాలి బూడిదైపోయేదన్నారు."లాస్ ఏంజెలెస్‌కు బలగాలను పంపించకుంటే ఒకప్పుడు అందమైన, గొప్ప నగరంగా ఉన్న నగరం నాశనమయ్యేది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. లాస్ ఏంజెలెస్‌లో అసమర్థ గవర్నర్, మేయర్‌ల వల్లే ప్రస్తుతం ఆ పరిస్థితులు నెలకొన్నాయని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వీరి తీరుతో అనేక ఇళ్లు తగలబడ్డాయని అన్నారు. నగరంలో అల్లర్లను అణచివేసేందుకు 700 మంది మెరైన్స్‌తోపాటు 4000 మంది నేషనల్ గార్డులను మోహరించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకున్నారు.అధ్యక్షుడు ట్రంప్‌పై కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన చర్యలు నియంతృత్వ పోకడలకు గుర్తుచేస్తున్నాయన్నారు. తన అనుమతి లేకుండా బలగాలను పంపించడంపై అధ్యక్షుడిపై దావా వేస్తానని హెచ్చరించిన ఆయన.. అందుకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించింది.

## స్కూల్లో ఘోరం.. తోటి విద్యార్థులపై కాల్పులు, 11 మంది మృతి

పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రాజ్ నగరం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటల ప్రాంతంలో నిందితుడు గన్నుతో కాల్పులు జరిపినట్లు తమకు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు. అయితే, కాల్పుల అనంతరం విద్యార్థి తనని తాను గన్నుతో కాల్చుకొని ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. దాడి తర్వాత, గ్రాజ్ పాఠశాలను ఖాళీ చేయించారు. విద్యార్థులను సమీపంలోని హెల్మట్ లిస్ట్ హాల్‌కు తరలించారు.అక్కడ వారికి రెడ్‌క్రాస్ చికిత్స అందించింది. ఘటనపై అప్రమత్తమైన పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కాల్పుల శబ్దం విన్న వెంటనే పోలీసులు స్థానికుల్ని అప్రమత్తం చేశారు. కాల్పులు జరిగిన ప్రాంత ప్రజలు బహిరంగంగా తిరగకూడదని, ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

## ప్రశ్నించే గొంతులను రాష్ట్రంలో లేకుండా చేసే కుట్ర'

తాడేపల్లి : సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమని, ఎలాంటి అరెస్టు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కోరుముట్ల శ్రీనివాసులు ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన కోరుముట్ల.. కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. 'చర్చా వేదికలో జరిగిన విషయాలను సాక్షి టీవీకి, వైఎస్ఆర్ సీపీకి రుద్దే ప్రయత్నం చేసారు. సాక్షి కార్యాలయాలపై టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగారు. ప్రీప్లాన్డుగానే ఈ మొత్తం వ్యవహారం జరిగింది. ఒక జర్నలిస్టు మాట్లాడిన మాటలను కొమ్మినేని అదే వేదిక మీద ఖండించారు. అయినప్పటికీ అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను డైవర్టు చేసేందుకే ఈ దాడులు, అక్రమ .మహిళలు, చిన్నారులకు రాష్ట్రంలో రక్షణ లేదు. దీనిపై చంద్రబాబు కనీసం సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదు. ప్రత్యర్థి పార్టీలు, ప్రశ్నించే గొంతులను రాష్ట్రంలో లేకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయి. కొమ్మినేనికి ముందస్తు నోటీసు కూడా ఇవ్వకుండా అరెస్టు చేశారు. చట్టం, రాజ్యాంగాలతో పని లేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కొమ్మినేని తన న్యాయవాదులతో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు.అసలు కొమ్మినేని మీద ఎట్రాసిటీ కేసు ఎలా పెడతారు?, అంటే కొమ్మినేని మీద ప్రభుత్వం ఎంత కక్ష సాధింపునకు దిగిందో అర్థం చేసుకోవచ్చు' అని కోరుముట్ల ధ్వజమెత్తారు..

## సజ్జల మూర్ఖుడిలా మాట్లాడారు

రాయచోటి: అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు.మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారు?"అని విమర్శించారు.పార్టీలో కొందరి తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహా సముద్రమని.. అందులో మంచితోపాటు చెత్త కూడా ఉంటుందన్నారు. "పార్టీ అభివృద్ధి చెందుతుంటే కిందకి లాగేవాళ్లు ఉన్నారు. వారే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉంది. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. సొంతపార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు"అని హెచ్చరించారు. 'వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గర సొంత చెల్లికే గౌరవం, మర్యాద లేదు. రాష్ట్రంలోని మహిళలకు ఇంకేం గౌరవం ఉంటుంది?' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. ఆ రెండు చోట్ల ఆమె మీడియాతో మాట్లాడారు. 'రక్త సంబంధమే నాపై విష ప్రచారం చేసింది. నేను వైఎస్సార్‌కు పుట్టలేదని, విజయమ్మకు తాను అక్రమ సంతానమని అన్నారు. అక్రమ సంబంధాలను అంటగట్టే సైతాన్ సైన్యం వైసీపీ. సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని నాపై దాడి చేశాడు. రక్త సంబంధం, అక్కచెల్లెళ్ల బంధం గురించి వైసీపీ మాట్లాడడం విడ్డురంగా ఉంది. తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న జగన్ సమాజానికి ఏం చెబుతారు? రాజధాని అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. ఆయన మూరు?డిలా మాట్లాడుతున్నారు. మహిళలను పిశాచులతో పోల్చి రాక్షసులని, సంకర జాతి అని అవమానిస్తారా? చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి నామోషీ ఎందుకు? కాంగ్రెస్ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం' అని షర్మిల హెచ్చరించారు.

## రైతులకు డబ్బులు ఇప్పించాలి

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలన్నారు. సీడ్ కంపెనీల అక్రమాలతో మోసపోయిన గద్వాల జిల్లా రైతులు హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్‌ను కలిసి తమ గోడు చెప్పుకున్నారు. సీడ్ కంపెనీలు చేసిన మోసంతో కుటుంబాలతో సహా రోడ్ల మీదకు వచ్చి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీడ్ కంపెనీలు నేరుగా తమకు విత్తనాలను ఇవ్వకుండా ఆర్గనైజర్లు అనే దళారులను నియమించుకొని మాఫియాగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం తాము పండించిన సీడ్‌ను గతేడాది కంటే తక్కువ ధరకు కొంటామని ఆర్గనైజర్లు, కంపెనీలు కొత్త మోసానికి తెరతీశాయని ఆరోపించారు.తాము పండించిన సీడ్ నాణ్యమైనదైనా నాసిరకం అని, ల్యాబ్ టెస్ట్‌లో ఫెయిల్ అయిందని అబద్ధాలు చెబుతూ తమ డబ్బులు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు తాము సొంతంగా పెట్టుకున్న జీఓటీ నిబంధనల ప్రకారం సీడ్‌ను టెస్ట్ చేసి ఆ పంట ఫెయిల్ అయిందని చెపుతున్నారన్నారు. కానీ.. తాము పండించిన పత్తి విత్తనాలను ప్రయివేట్ ల్యాబ్ లో టెస్ట్ చేపిస్తే పాస్ అయినట్టు తేలిందన్నారు. అన్నదాతల ఆవేదనను విన్న కేటీఆర్, వెంటనే గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీడ్ కంపెనీల అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు. ఆయా కంపెనీలతో చర్చలు జరిపి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చర్చల కోసం తమ పార్టీ నేత విజయ్‌కుమార్ కురువను పంపిస్తున్నానని తెలిపారు.



## పాకిస్తాన్‌పై యుద్ధంలో దేశం సాధించింది ఏంటి?

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, బీజేపీపై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ కామెంట్స్ చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనుస్మృతిని అమలు చేయాలని బీజేపీ నేతల కుటిల ప్రయత్నం చేస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు. రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. దేశ సమగ్రతకు, అఖండతకు తూట్లు పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారమే పరమావధిగా.. అధికారం లేకుంటే బతకలేమనే విధంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ స్వలాభం కోసం బీజేపీ నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్

# నేరగాళ్లకు వణుకు పుట్టాలి

వంద శాతం మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇతర ఉన్నతాధికారులతో శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు.ఇటీవల అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, రామగిరి మండలంలో బాలికపై సామూహిక అత్యాచారం, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్న ఆయన, నిందితులకు తక్షణమే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి, ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, ట్రయల్స్ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్కా ఆధారాలు సేకరించి, నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. "ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకురావాలి. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలి" అని సీఎం అన్నారు.గత ఐదేళ్లలో నేరగాళ్లపై సరైన నియంత్రణ లేకపోవడం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ఉదాసీనత వల్లే నేరగాళ్లు రెచ్చిపోయారని, ఆ పాత అలవాట్లను కొందరు ఇంకా మానడం లేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే ముందస్తుగా అదుపులోకి తీసుకుని హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.ఇదిలా ఉండగా, అనంతపురం జిల్లాలో యువతి హత్య ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. ఘటనపై తీసుకున్న చర్యలను మూడు రోజుల్లోగా నివేదించాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై కొన్నేళ్లుగా అత్యాచారం జరుగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు, పరారీలో ఉన్న మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ తెలిపారు.ఏడాదిలో గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో జీఎస్‌డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించి 8.21 శాతం వృద్ధిరేటుతో దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో, తలసరి ఆదాయ వృద్ధిలో మూడోస్థానంలో నిలిచినట్లు కేంద్ర గణాంకాలు- కార్య క్రమాల అమలు శాఖ ఎంవోఎస్‌పీఐ వెల్లడించడం అంటే వేగంగా రాష్ట్రం రెండంకెల దిశగా దూసుకెళు తుంది అనడానికి రుజువు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వ పాలన ఈ నెల 12వ తేదీకి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ పనితీరు విశ్లేషించినప్పుడు ఏడాది నుండి గొప్ప పరిపాలన అందించడానికి కృషి చేస్తున్నదనీ, రాష్ట్ర ప్రజలు పెట్టుకొన్న నమ్మకాన్ని, అంచనాలను నిలబెట్టుకుంటూ ప్రయాణం సాగిస్తున్నదనీ చెప్పాలి.గత ఐదేళ్ల పాలనలో దగాపడ్డ మధ్య తరగతి, అట్టడుగు ప్రజలు వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్య సాధన కోసం సీఎం చంద్రబాబు విలక్షణమైన ప్రజా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు.. రాష్ట్ర ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి చంద్రబాబు 15% వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఏడాదిలోనే రాష్ట్రం 8.21 శాతం వృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. కేంద్రం నివేదిక ప్రకారమే వైసీపీ హయాంలో 2023-24లో వృద్ధిరేటు కేవలం 6.19 శాతం మాత్రమే కాగా 2024-25లో 8.21 శాతం సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలవడం అభినందనీయం. ఒక్క ఏడాదిలోనే 2.02 శాతం పెరిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన విధానాలతో మెరుగైన ఫలితాలతో రాష్ట్రం గాడిలో పడింది.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఎన్నో విజయాలు సాధించింది ప్రభుత్వం. ప్రముఖంగా చెప్పుకోవాల్సింది సామాజిక పింఛన్ల పెంపు పథకం. ఆర్థిక కష్టాలకు వెర వకుండా సీఎం చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టగానే వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పుకళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు అప్పటివరకు అందుతున్న రూ.3 వేల పింఛన్‌ను ఒకేసారి రూ.4 వేలకు పెంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నెల నుంచే పెంపును వర్తింపజేసి -జులై 1న పింఛను కింద వీరందరికి రూ.7 వేల చొప్పున ఇచ్చి తన ఉదారతను చాటుకొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పింఛన్ల కోసం ఖర్చు నెలకు రూ.1,939 కోట్లు చెయ్యగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ రాష్ట్రంలో లేని విధంగా దేశంలోనే అతిపెద్ద ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం కింద నెలకు రూ.2,834.కోట్లు ఖర్చు చేస్తున్నది. ఒక్క పింఛన్లకే ఏడాదికి రూ.34 వేల కోట్లు.. ఐదేళ్ళల్లో రూ.1.70 లక్షల కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నది కూటమి ప్రభుత్వం.జగన్ నిలిపేసిన అన్న క్యాంటీన్లను కూటమి అధికారంలోకి రాగానే 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించింది. సగటున రోజుకు 3 లక్షల మందికి అల్పాహారం, భోజనం అందిస్తూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్నది. దీపం-2 పథకం ప్రారంభించి 2025 మార్చి నాటికి తొలి విడత కింద 1.15 కోట్ల మందికి ఉచిత సిలిండర్ అందించారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లకు రూ. 2,684 కోట్ల వ్యయం కాగా ఐదేళ్లలో మొత్తం ప్రభుత్వం పై రూ.13,423 కోట్ల భారం పడనుంది. మూడో విడత నుంచి సిలిండర్‌కి అయ్యే సొమ్మును ముందుగానే లబ్ధి దారుల ఖాతాలో జమ చేస్తున్నారు.16,347 ఉపాధ్యాయ నియామకాలకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యగా. జగన్ ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. గుంతలమయమైన రోడ్ల వల్ల జగన్ పాలనలో రోడ్ల ప్రమాదాల్లో 43 వేల మంది మృతి చెందారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 వేల కి.మీ రోడ్లు మరమ్మత్తులు చేశారు.ఇలా ముక్కోణపు వ్యూహంతో ఏపీ ముందుకు అడుగు వేస్తోంది. భవిష్యత్ అవసరాల్ని అందుకునే భారీ ప్రణాళికలు ఇప్పటికే ఉన్నాయ్. కేంద్రం నుంచి అందాల్సిన సహాయ సహకారాలు అందుతున్నాయి. రాష్ట్రంలో అతి పెద్ద నగరమైన విశాఖపట్టణాన్ని ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్ భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, పి4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని జీరో పావర్టీ సమూలంగా నిర్మూలించాలని సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. 2047 విజన్ సాకారం కోసం ఆయన నిర్దే శించుకున్న పది సూత్రాల్లో సున్నా స్థాయికి పేదరిక నిర్మూలన ఒకటి.ఈ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాద్ ను సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఫోన్ లిఫ్ట్ చేసి హలో కాదు... జై తెలంగాణ అనాలి

జాగృతి కార్యాలయంలో . కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడారు. ఒకప్పుడు తెలుగు సినిమాలలో.. తెలంగాణ భాష యాస అంటే అవహేళనగా చూసేవారని ఫైర్ అయ్యారు. కానీ ఇప్పుడు తెలంగాణ భాష యాస లేకుండా సినిమా అసలు హిట్ కావడం లేదని సెటైర్లు పేల్చారు.అంతలా తెలంగాణ భాష జనాల్లోకి వెళ్లిందని వివరించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . జై తెలంగాణ అన్న నినాదం చేయలేకపోతున్నాడని నిప్పులు చెరిగారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. పరిస్థితి వేరేలా ఉండేదని వివరించారు. కేసీఆర్ ప్రతి మాట తెలంగాణ యాసలోనే వస్తుందని చెప్పుకొచ్చారు.రానున్న బోనాల పండుగ సందర్భంగా ప్రతి బోనం మీద జై తెలంగాణ నినాదం రాయాలని పిలుపునిచ్చారు కల్వకుంట్ల కవిత. అలాగే ఫోన్ లిఫ్ట్ చేసినప్పుడు.. హలో అనే బదులు జై తెలంగాణ అనాలని వివరించారు. ఆర్టీసీ ధరల పెంపు విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. లేకపోతే బస్ భవన్ ముట్టడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు కల్వకుంట్ల కవిత.ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపునకు నిరసనగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జాగృతి కార్యకర్తలు బస్‌భవన్‌ను ముట్టడించారు.పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. "ప్రభుత్వం నిర్ణయంతో విద్యార్థులు, చిరుద్యోగులపై ఆర్థిక భారం పడుతుంది. ఈ పెంపుతో ఒక్కో ప్రయాణికుడిపై నెలకు దాదాపు రూ.300కిపైగా భారం పడుతుందని అంచనా. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడింది. అనేక రూట్లలో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదని ఫిర్యాదులున్నాయి"అని కవిత అన్నారు.హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్ వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కవితను చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు 300 రూపాయలకు పైగా అదనపు భారం పడే అవకాశం ఉంది" అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడిపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌకర్యార్థం అనేక మార్గాలలో తగినన్ని బస్సులు నడపడం లేదని తమ దృష్టికి ఫిర్యాదులు వస్తున్నాయని కవిత తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు."మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు.తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు."కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు.టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు" అని జగన్ విమర్శించారు.జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిపులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.

ఈ 11 ఏళ్లలో దేశంలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపించామని వెల్లడించారు. మోదీ పాలనపై విజయవాడలో జరిగిన సమావేశంలో పలు విషయాలు వివరించారు. జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని, 2014లో 2.1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ నుంచి 4 ట్రిలియన్ డాలర ఎకానమీకి చేరుకుందని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ స్వయంగా వెల్లడించిందన్నారు. త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగే దిశగా మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు కృషిచేస్తోంది. దేశ వ్యాప్తంగా 81 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని కరోనా సమయంలో ప్రారంభించి ఇప్పటివరకు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.4 కోట్ల మంది పేదలకు పక్కా ఇళ్లను అందించిన చరిత్ర ఎన్డీయే ప్రభుత్వానిదేనన్నారు. ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్ ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించిందని, ఇందులో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బ్యాంకుల్లో పలు సంస్కరణలు అమలు చేసిందన్నారు. అన్నదాతలు పండించిన పంటకు ఉత్పత్తి వ్యయం కన్నా 1.5 రెట్లు అధిక ధర దక్కేలా కనీస మద్దతు ధరను పెంచామని, 2014లో వరి క్వింటాలుకు రూ.1,310 ఉండగా 2024 ఖరీఫ్ నాటికి రూ.2,369కు పెరిగిందన్నారు. అదే విధంగా పత్తి మద్దతు ధర 2014లో రూ.3,700 ఉండగా 2025 నాటికి రూ.7,710కి పెంచామన్నారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగింది.

# జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు.జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళు తుందని ఆయన తెలిపారు."అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు. వారి పోరాటానికి, త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.సాక్షి చానల్లో ఓ డిబేట్లో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ తీరును ఎండగట్టారు. గత ఐదేళ్ల పాలనపై ఘాటైన ఆరోపణలు చేశారు. "జగన్ గారూ! మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది" అంటూ ధ్వజమెత్తారు.తన జీవితాన్ని, జగన్ జీవితాన్ని పోల్చారు. "నాకు కాలేజీ జీవితం ఉంది, మీకు జైలు జీవితం ఉంది. నాకు క్లాస్‌మేట్స్ ఉన్నారు, మీకు జైల్‌మేట్స్ ఉన్నారు. అర్థం అయ్యిందా రాజా?" అని లోకేశ్ ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం తనకు నేర్పించారని, కానీ జగన్ మాత్రం కన్నతల్లిని, సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కోర్టుకు లాగారని ఆరోపించారు. అంతేకాకుండా, వారిపై రోజా మీడియా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.జగన్ ఐదేళ్ల ముఖ్యమంత్రి పాలన ఒక చీకటి అధ్యాయమని లోకేశ్ అభివర్ణించారు.

# మేం భయపడం.. ఎలాంటి విచారణకైనా సిద్ధం

ఇందుకోసం తప్పుడు కేసులు, సాక్ష్యాలు సృష్టిస్తోందని వైఎస్సార్‌సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. ఏపీఎస్పీడీసీఎల్ మాజీ ఉద్యోగి బాలాజీ అక్రమ నిర్బంధం, అబద్దపు వాంగ్మూల సేకరణకు జరుగుతున్న ప్రయత్నాలు, తనను లిక్కర్ కేసులో ఇరికించాలని ప్రభుత్వం చేస్తున్న కుట్రపై ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ మాజీ ఉద్యోగి బాలాజీని అక్రమంగా నిర్బంధించారు. బాలాజీని రహస్య ప్రాంతానికి తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని వేధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి.. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తోంది. అయినా మేం భయపడం. ఎందుకంటే తప్పుడు కేసులు నిలవబడవు కాబట్టి. నేను ఎలాంటి విచారణకైనా సిద్ధం అని చెవిరెడ్డి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. ఏపీ లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డికి సంబంధం ఉన్నట్లు చెప్పాలంటూ బాలాజీతో సహా ముగ్గురిని పోలీసులు వేధిస్తున్నారు. ఈ క్రమంలో సిట్ కార్యాలయంలో కాకుండా ఓ రహస్యప్రదేశంలో వాళ్లను హింసిస్తున్నట్లు సమాచారం. మరోవైపు.. తమ వాళ్లను పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి చిత్ర హింసలకు గురి చేస్తుండడంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఆయన్ని ఇంటి నుంచి తీసుకెళ్లినట్లు కుటుంబీకులు చెబుతున్నారు. పోలీసుల దుశ్చర్యను ప్రశ్నిస్తూ.. హైకోర్టులో హెబియస్ కార్పస్ వేయబోతున్నట్లు సమాచారం.ఏపీ మద్యం కుంభకోణం కేసులో తనను ఇరికించి, అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుతో సంబంధం లేని తనను ఈ కేసులో ఇరికించాలని సిట్ అధికారులు చూడటం బాధాకరమని అన్నారు. గిరి, బాలాజీ సహా మరికొద్ది మందిని తీసుకువెళ్లి తన పేరు చెప్పించాలని వారికి నరకం చూపిస్తున్నారని ఆరోపించారు.తనను కేసులో అరెస్టు చేయించి సంతోషపడాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. తనను అరెస్టు చేయాలని అనుకుంటే నేరుగా తానే సిట్ కార్యాలయానికి వస్తానని సవాల్ చేశారు. తనను ఈ కేసులో ఇరికించేందుకు పోలీసులు చాలా కష్టపడుతున్నారని, దేనికైనా తాను సిద్ధమని పేర్కొన్నారు. పథకం ప్రకారం మద్యం కేసులో బెదిరించి తమ పేర్లు బయటకు తీసుకురావాలని చూస్తున్నారని ఆరోపించారు.

## మాజీ ప్రభుత్వ విప్ కు పరామర్శ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అస్వస్థతతో యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ప్రభుత్వ గోవర్ధన్ ను ఎమ్మెల్సీ తాతా మధు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## నాతవరం లో అంగన్వాడీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో అంగన్వాడి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు జూన్ 12న అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి పలక బలపం పట్టి అక్షరాలు నేర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీ గౌరీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లలను అంగన్వాడీలో చేర్చాలని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సహకరించాలని ఆమె కోరారు కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి,సూపర్వైజర్ నాగలక్ష్మి గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు టిడిపి సీనియర్ నాయకుడు శెట్టి నానాజీ అంగన్వాడి టీచర్స్ సత్యవతి శెట్టి రాజేశ్వరి జడ్పిటిసి కాపారపు అప్పల నరస అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వల్లంపూడి మోడల్ ప్రైమరీ పాఠశాల సందర్శన

ఎంఈఓ పి.బాల భాస్కరరావు



**వేపాడ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వల్లంపూడి మోడల్ ప్రైమరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి -2 పి. బాల భాస్కరరావు. సందర్శించారు. గురువారం 2025-26 విద్యా సంవత్సరంనకు గాను పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠశాల నిర్వహణకు సంబంధించినటువంటి ఎం డి ఎం ఏజెన్సీ వాళ్లకు పాఠశాల ఆయాలకు నైట్ వాచ్ మెన్ కు స్వాగతం పలికారు. అలాగే ఈ ఏడాది విజయవంతంగా ఫలప్రదంగా అనుభవజ్ఞులైన వారి అడుగుజాడల్లో ఆదర్శవంతంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ లక్ష్యాలు నెరవేరే విధంగా బోధన సాగించాలని పాఠశాల పరిసరాలు ,తరగతి గదుల నిర్వహణ ఎం డి ఎం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ బకెట్లు ,టైర్లు మిగతా ఏమైనా ఉంటే వాటిని వెంటనే తొలగించాలని నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకీ నాయుడుకి తెలియజేశారు.

## పివిటిజి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయ్యండి

ఎంపీడీవో "జీడివి ప్రసాద్"సర్పంచ్ "పొట్టికభవాని"




**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ఆదివాసీ (పివిటిజి) లబ్ధిదారులకు మంజూరు చేసిన పిఎం జె వై గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని డౌనూరు సర్పంచ్ పొట్టిక భవానీ, ఎంపీడీవో కెజివి ప్రసాద్, అన్నారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితీ, బచ్చింత పీవిటిజి గిరిజన లబ్దిదారులకు పిఎం జన్ మన్ పథకం తో మంజూరైన నూతన గృహాలకు సర్పంచ్ పోట్టిక భవానీ, ఎంపీడీవో ప్రసాద్, లు గురువారం గృహల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. డౌనూరు పంచాయితీ శివారు బచ్చింత గ్రామానికి మంజూరైన 24 గృహాలు మంజూరు కాగా వీటిలో పలువురు ఇళ్ల కు వీరంతా శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ లబ్బిదారులు మంజూరైన ఇళ్లను వేగంగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. హౌసింగ్ ఏ ఈ గోవింద్ మాట్లాడుతూ డౌనూరు పంచాయితీకి 124ఇళ్ళు మంజూరీనట్టు తెలిపారు. లబ్ధిదార్లంతా ఏంత వేగంగా పూర్తి చేస్తే అంతే తొందరగా పేమెంట్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షురాలు బోనంగి సత్యవతి, ఇంజినీరింగ్ అధికారి పాపయ్యమ్మ,వర్క్ ఇన్స్పెక్టర్ గిరి, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో వరి విత్తనాలు .

వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వరి విత్తనాలను అవసరం అయిన రైతులకు ఆయా సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో సిద్దంగా ఉన్నట్టు మండల వ్యవసాయాధికారిని ఉమాదేవి తెలిపారు. వరి విత్తనాలు పొందిన రైతులు మొలక శాతన్ని కట్టాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులకు ఒక ఎకరానికి 20 కేజీలు ధాన్యాన్ని వేయాలని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం ఒక బస్తా కి 30 కేజీలు కాబట్టి 1.5 ఎకరానికి సరిపోతుందని, వ్యవసాయ అధికార్లు దీనిని రైతులకు సూచించాలని తెలిపారు.

## బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా టి.జయశ్రీ



**వేపాడ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ గా టీ. జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈమె వియ్యంపేట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గ్రేడ్ -1 పనిచేస్తూ వేపాడ గురుకుల పాఠశాలకు సాధారణ బదిలీలో భాగంగా ప్రిన్సిపాల్ గ్రేడ్ - 1గా బదిలీపై వచ్చారు.ఆమెకువైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి పుష్ప గుచ్చం ఇచ్చి ఆహ్వానం పలికారు.ఇప్పటి వరకు ఇక్కడ ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పనిచేసిన యూ.ఉషారాణి విశాఖపట్నం జిల్లాలో నక్కపల్లి గురుకుల పాఠశాల కి గ్రేడ్ -2 ప్రిన్సిపాల్ గా బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.జశ్రీ. మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాలలో 2013 నుండి2022వరకుపనిచేసానని. అంబేద్కర్ గురుకుల పాఠశాల ని అభివృద్ధి పదంలో నడిపించుటకు ప్రయత్నం చేస్తానన్నారు.ఆమె వెంట వియ్యంపేట ప్రిన్సిపాల్ ఎన్.వి. వి. ఎస్ లక్ష్మి, వియ్యంపేట సిబ్బంది సంతోషి, శ్రీలక్ష్మి, ధనలక్ష్మి,రత్నాలమ్మ, నిర్మల, శశిరాణి,మాధవి, వెంకటలక్ష్మి తదితరులు హాజరవ్వగా వేపాడ గురుకుల పాఠశాల సిబ్బంది కుమారి, సుశీల,స్వాతి కుమారి, భారతి పద్మ హర్షం తెలియజేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర,దిగ్భ్రాంతికరం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.



**వేపాడ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. గురువారం లక్కవరపుకోటలో ని టిడిపి పార్టీ కార్యాలయంలో కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ 242 మందితో లండన్ బయలుదేరిన విమానం %-% టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది.ఈ దుర్ఘటనలో మృతులకు దేశం బాసటగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.

# ఈనెల 27 తేదీన ఇందిరాపార్క్ వద్ద యాదవ హక్కుల పోరాట సమితి బీసీ జనసభ

తెలంగాణ రాష్ట్రబీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.






**రంగారెడ్డి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క యాదవ కురుమ గొల్లలకు మంత్రి పదవి దక్కలేదని గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగిందని మొదటగా సభాధ్యక్షులు రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ మేమెంతో మాకు అంత బీసీలకు 50 శాతం మంత్రి పదవులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది అందులో యస్, సి లకు నాలుగు మంత్రి పదవులు ఇవ్వడం సంతోషిదాయకం దామాషా ప్రకారం బీసీలకు కూడా 50% మంత్రి పదవులు దక్కాల్సి ఉంది కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం 42% మంత్రి పదవులు నామినేటెడ్ చైర్మన్ పదవులలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు,బీసీలకు ముఖ్యంగా యాదవ సమాజానికి అన్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూను కొందని నిరసనగా ఈ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 27 తేదీన ఇందిరాపార్క్ వద్ద యాదవ హక్కుల పోరాట సమితి బీసీ జనసభ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా ఉద్యమ బాటలోగొల్ల కురుమల న్యాయమైన డిమాండ్ మంత్రి పదవి చైర్మన్ పదవులు ఇవ్వనందుకు నిరసనగా జేఏసీగా ఏర్పడి గొల్ల కురుమలు యాదవులు భారీ ఎత్తున 10వేల మందితో ధర్నా నిర్వహిస్తామని పేర్కొనడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి అందరూ హాజరుకావాలని బీసీలు సహకరించాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ హక్కులపోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ మా సత్తా ఏంటో నిరూపిస్తా మన్నారు, ఇందిరాపార్క్ వద్ద ధర్నా ఏర్పాటు చేసి 33 జిల్లాల నుండి కురుమ గొల్ల యాదవులను సమీకరించి ఐకమత్యంతో మా డిమాండ్లు సాధిస్తామని ఇదేనా హెచ్చరికని పేర్కొనడం జరిగిందన్నారు. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని తన సందేశంలో బీసీలకు 50% మంత్రి పదవులు నామినేటెడ్ చైర్మన్ పోస్టులను , అన్నింట 50% న్యాయంగా బీసీలకు దక్కాలని పేర్కొనడం జరిగిందని పేర్కొన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వంలో బోటా బోటి బీసీలకు ఒకటి రెండు పదవులు ఇస్తే సంతోషపడుతారా... సామాజికంగా అన్యాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటు చేసింది. మేమెంతో మాకు అంత కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారమైన 42% అన్నింట న్యాయం గాపదవులు దక్కాలని దానికోసం యాదవులు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు ఇందిరాపార్క్ ధర్నాలో కూడా బీసీలందరూ పాల్గొంటారని న్యాయమైన పోరాటమే ముందుకు తీసుకెళ్తామని అగ్రవర్ణాలు అగ్ర భాగాన మంత్రి పదవులు పొందితే బీసీలకు 1 ,2 పదవులు ఇవ్వడం సమంజసం కాదన్నారు, ఈనెల 27 తారీఖున ఇందిరాపార్క్ ధర్నాలో బీసీలు, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని 16% ఉన్న యాదవులు మంత్రి పదవి లేకుండా ఇంతవరకు ఏ మంత్రివర్గం ఏర్పడలేదన్నారు. బీర్ల ఐలయ్య యాదవ్ లేదా సీనియర్ నాయకుడు పార్టీని అంటిపెట్టుకొని ఎన్నో ఏళ్ల తరబడి నిరంతరం శ్రమించిన అంజన్ కుమార్ యాదవ్ ఎవరికైనా మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర గొర్ల కురుమల లారా యాదవుల్లారా మేల్కొనండి ఉద్యమ బాట పట్టండి అడుక్కుంటే అధికారం వచ్చేటట్టు లేదు పోరాటం చేసి సాధించుకుందామని అధికారమే అంతిమ లక్ష్యమని 27 తేదీన జరిగే ఇందిరాపార్క్ మహా ధర్నా కార్యక్రమంలో బీసీ లందరూ పాల్గొని మన సత్తా ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామన్నారు. బీసీలు యాదవులు ప్రత్యేకంగా రాజ్యాధికారం కోసం విప్లవ రూపంలో పోరాడుదామని పిలుపునిచ్చారు, విలేకరుల సమావేశంలో బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ తో పాటు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఐలబోయిన రమేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ ఐలేష్ యాదవ్ శ్యామ్ యాదవ్ రవీందర్ యాదవ్ కాటం నరసింహ యాదవ్ లొడంగి గోవర్ధన్ యాదవ్ గంగుల మధు యాదవ్. మురళి యాదవ్ అభిమానులు బీసీ నాయకులు యాదవ నాయకులు పాల్గొని పత్రిక విలేకర్ల సమావేశం విజయవంతం చేశారు

# భారీ వర్షానికి అతల కుతలమైన భాగ్యనగరం





















లింగంపల్లి,చందానగర్ రైల్వే బ్రిడ్జిలలో నిండిపోయిన వర్షపు నీరు...

ఇండ్ల పైన కూలిన చెట్లు...

సెల్లార్లలోనిండిన వర్షపు నీరు...

లక్షల్లో నష్టం... పెండింగ్ నిర్మాణం పనులే కారణం...

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యమే ప్రజలకు శాపం....

**రంగారెడ్డి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి, చందానగర్ మాదాపూర్ హైటెక్ సిటీ గచ్చిబౌలి కొండాపూర్, మెహదీపట్నం, అంబర్ పేట, ఖైరతాబాద్, పరిసర ప్రాంతాలలోని ఇండ్లలోకి వర్షపు నీరు ప్రవేశించడంతో నగర ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది, గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి నగరంలోని లింగంపల్లి రైల్వే బ్రిడ్జి, చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి, చందానగర్ లోని విజేత సూపర్ మార్కెట్, సెల్లార్ లో ఉన్న జిరాక్స్ సెంటర్లలోకి వర్షపు నీరు ప్రవహించడంతో జిరాక్స్. కంప్యూటర్లు. కొరియర్ మిషన్లు. తడిసి ముద్దయ్యాయి, గత పది సంవత్సరాల నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేయకపోవడంతో ఎక్కడి రోడ్లు అక్కడే నిలిచిపోయి వర్షపు నీరు నిండిపోయింది, స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను స్వాహా చేసి పనులను పెండింగ్ పెట్టడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడింది, లోతట్టు ప్రాంతాలలోని ప్రజల ఇండ్లలోకి నీరు ప్రవేశించడంతో నిత్యవసర సరుకులు తడిచి ముద్దయ్యాయి, శేర్లింగంపల్లి సమీపంలోని వరద బాధితులకు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేదలకు ఆర్థిక సాయం చేశారు, ముఖ్యంగా రోడ్ల పైన అక్రమంగా కట్టడాలు, చేపట్టటంతో ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి, ప్రస్తుతం చందానగర్ అండర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన వర్షపు నీటిని తక్షణమే ఇంజన్ల ద్వారా తొలగించాలని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు,

# ఘనంగా యువ జర్నలిస్టు యేసేబు జన్మదిన వేడుకలు





**యర్రగొండపాలెం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** మీడియా రంగంలో నిబద్ధతతో సేవలందిస్తున్న యువ పాత్రికేయుడు ఉప్పలపాటి యేసేబు, జన్మదిన వేడుకలు గురువారం యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యులు, మీడియా మిత్రులు, తోటి పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి యేసేబును శాలువాలతో సత్కరించి, పూలమాలలు, బొకేలు అందజేసి, అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సభలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు యేసేబు పాత్రికేయతను ప్రశంసిస్తూ ఆయన నిబద్ధత, నిజాయితీ, ధైర్యసాహసాలపై ప్రశంసల వర్షం కురిపించారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ యేసేబు అనేక సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చేసిన సాహసోపేత పాత్రికేయుడు. చిన్నవాడా, పెద్దవాడా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా భావించి వారి సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిమరించే ప్రయత్నం చేస్తారు. ఆయన జర్మలిజం, నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం. అని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉప్పలపాటి యేసేబు మాట్లాడుతూ జర్నలిజం అనేది కేవలం ఉద్యోగం కాదు. ఇది ఒక నిబద్ధతతో కూడిన దర్మవాద్యక, ఇది కత్తిమీద సాము లాంటిది. ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం, మరోవైపు, ప్రజల బాధలు మధ్య సమతుల్యతను పాటించాల్సిన బాధ్యత, పాత్రికేయుడిదే. విలువలతో కూడిన పాత్రికేయతే నిజమైన జర్నలిజం, హొదాల కోసం కాదు. ప్రజల కోసం పని చేయాలి. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాల సమస్యలపై జర్నలిస్టులు తమ శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ వేడుకలలో సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ షేక్ వలీసాహెబ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాజీ, ఉపాధ్యక్షుడు కోటేష్, మాజీ అధ్యక్షుడు రసూల్ ఖాన్, జర్నలిస్టులు షేక్ నాసర్ వలి, మారపాకుల ఆంజనేయులు, వీరభద్ర, ఆలేటి అనిల్, కంచి బాలు, అవుల యేసుబాబు, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ. పోలవరంలో కూటమి ఏడాది పాలన సంబరాలు








**ఐ. పోలవరం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 12న ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' వేడుకలను ఐ. పోలవరంలో ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన నాయకులు కాకర్లపూడి రాజేష్, సాగిరాజు సూరిబాబురాజు, రాయపరెడ్డి నీలకంటేశ్వరరావు మాట్లాడుతూ.. ఏడాది పాలనలో ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని, మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు వంటి హామీలను నెరవేర్చిందని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది అని, డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. అనంతరం నాయకులు ఆధ్వర్యంలో ఏడాది పరిపాలనలో ప్రభుత్వం సవ్యంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారీ కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.మరోవైపు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని,175 స్థానాలకు 164 స్థానాలను కూటమి కైవసం చేసుకొని, 11 సీట్లకు పరిమితమైన వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయిందని గుర్తు చేశారు. ఈ ఏడాది పాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ.. అమరావతి అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చిందని, ఏ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అంటూ తమ ప్రభుత్వం ప్రాధాన్యాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలినాళ్లలోనే క్లారిటీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఎక్స్ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టిడిపి మహిళా నాయకురాలు సాకా సీతాదేవి, పిన్నమరాజు శివరామరాజు, మద్దిరెడ్డి కుమార్, నంబూరి సీతారాం, బొంతు సత్య ప్రసాద్, సాగి వాసురాజు, ముదునూరి వాసు రాజు, వాసంశెట్టి పోలరాజు, యిల్ల రాంబాబు, ఉద్దిస బుజ్జి, నంబు సత్యనారాయణ, మరి కొంతమంది కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 13-06-2025

# పేదల అవసరాలే ఆసరాగా.. స్పందన డైలీ ఫైనాన్స్ దందా

## నిరుపేదలే లక్ష్యంగా ఫైనాన్స్ వ్యాపారులు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లాలో నిరుపేదలే లక్ష్యంగా స్పందన డైలీ ఫైనాన్స్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు.నిద్రనుంచి లేవగానే ఇంటి ముందు వాలిపోతూ పేదల కష్టార్జితాన్ని నిలువునా దోచుకుంటున్నారు. అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని లక్షలు గడిస్తున్నారు. దాదాపు 200 మంది వడ్డీ వ్యాపారాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చి బాపట్ల కర్లపాలెం పిట్టల వాని పాలెం నగరం చెరుకుపల్లి నిజాంపట్నం రేపల్లె మండలం లో తిష్ట వేశారు. అంత సిండికేట్ గా ఏర్పడి స్పందన పేరుతో వారానికి ఒక రోజు డైలీ ఫైనాన్స్ తో ఇవ్వాళ సోమవారం నేను రేపు మంగళవారం రేపు బుధవారం నువ్వు గురువారం శు క్రవారం శనివారం నువ్వంటూ దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు సోమవారం నుండి శనివారం వరకు వడ్డీ వ్యాపారాలు వారాలను పంచుకుంటూ పేదల రక్తం తాగుతున్నారు. రూ.10,000 ఇస్తే 15000,20,000 ఇస్తే 25000 వేలు ఇలా అపరిమితమైన వడ్డీ వసూలు చేస్తూ కోట్లకు పడగలెత్తున్నారు.మొదట చిన్న చిన్నగా స్టార్ట్ అయిన వడ్డీ వ్యాపారం ప్రస్తుతం లక్షలాది రూపాయలకు చేరుకుందని చెప్పాలి! అంతటితో ఆగకుండా ఇండ్లను, ఇంటి స్థలాలను సైతం తాకట్టు పెట్టుకుంటూ అందినకాడికి దండుకుంటున్నారనే చెప్పాలి. ఇందుకు సాక్ష్యం ఇటీవల బాపట్ల




జిల్లా లోని వివిధ మండలంలో జరిగిన అనేక సంఘటనలను ఉదాహరణ చెప్పవచ్చు. అయితే ఇదంతా బహిరంగ రహస్యమే అయినప్పటికీ కనీసం వారిని మందలించే అధికారులు లేరనే చెప్పాలి. ఇందుకు కారణం సిండికేట్ గా సంచరిస్తున్న వడ్డీ వ్యాపారులు మండలంలోని పలువురు కీలక అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆయా కీలక అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకున్న వడ్డీ వ్యాపారులు.ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి తమ వడ్డీ వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.అందులో భాగంగానే అధికారులు ఎవరూ తమ జోలికి రారంటు వడ్డీ వ్యాపారులు ధీమా వ్యక్తం చేస్తున్నట్లు వినికిడి. బాపట్ల జిల్లా లో వడ్డీ వ్యాపారం సాగుతున్న తీరు స్పందనతో మొదలు సోమవారం మొదలు శనివారం వరకు అంటే వారంలో ఆరు రోజులు పాటు ఒక్కొక్క రోజు ఒక్కో బ్యాచ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు వస్తుంటారు.మొదట ఆధార్ కార్డు ఆధారం చేసుకుని అప్పు ఇస్తారు.ముందు 5000 వేల రూపాయలు ఇచ్చి అందులో 1000 కి 50 చొప్పున మినహించుకోని మిగిలిన మొత్తాన్ని అంటే 4750 రూపాయలు మాత్రమే ఇస్తారు.అనంతరం 7500 వేల రూపాయలు వసూలు చేస్తారు.అంటే వారానికి 1500 కట్టాల్సి ఉంటుంది.ఈ మొత్తం కూడా వారం వారం ఐదు వారాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది! 5వేలతో మొదలు పెట్టి 10,20 వేల వరకు ఇస్తారు.ఇందులో మరో విషయం ఏమిటంటే ఒకవారం తప్పిన మరోవారం లేట్ వడ్డీ కలిపి కట్టాల్సి ఉంటుంది! ఒకవేళ ప్రజల పరిస్థితి బాలేక ఒక వారం కట్టలేదు అనుకో ఇంటి ముందు చేరి నాన హంగామా చేస్తారు.ఇక వారి బాధ బరించలేని నిరుపేదలు మరోచోట అప్పులు తెచ్చి కడుతుంటారు.కూలి పనులకు వెళ్లే నిరుపేదలే వారి లక్ష్యంగా ఈ వడ్డీ వ్యాపారం కొనసాగుతోందని చెప్పాలి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇ ఫైనాన్స్ దారుల ఆగడాలను అరికట్టాలని బాపట్ల జిల్లా లోని వివిధ మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి





## ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మా ఆధ్వర్యంలో కేక్ కటింగ్

**ఆదోని నియోజకవర్గం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** గుడిసె అది కృష్ణమ్మా నివాసం లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఇంచార్జి అది కృష్ణమ్మ మాట్టాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అని ఆమె తెలిపారు. తొలి అడుగులో నే ప్రజల్లో భరోసాను కలిగించిందని.. మలి అడుగు కూడా విజయవంతం అవ్వాలని కోరుకుంటూ 'సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి రోజూ పని చేస్తున్నాం. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే పేదల సేవలో, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు.. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాం. మీ ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయవంతం చేయడానికి సహకరించిన, సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది... మలి అడుగు మరింత సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అంటూ కృష్ణమ్మా అన్నారు. ఈ కార్యక్రమంలో %జుఇ% ఎంపీపీ మురళి, విఎం గోపాల్, సాదిక్ వలి, ఓంకార్, బంగారుబాబు, వీరేష్, రాఘవరెడ్డి, బాబురావు చిరంజీవి మాంత్రికి వెంకటేష్, ముని, వాల్మీకి చంద్ర, పురుషోత్తం, కుప్పగల హనుమంతు, అంజి, %దీ. ౧% రామ నాయుడు, ఇంద్రనగర్ దేవేంద్ర, అబ్దుల్, అశోక్,అంజి మహాలింగప్ప, కాసిం శేఖర్ చిన్నస్వామి ప్రభు రమేష్ ఆంజనేయులు చిన్నారెడ్డి అల్లప్ప, లక్ష్మీనారాయణ, పెద్ద చిట్టి, బ్రహ్మయ్య, భీమా, వెంకటేష్ శివకుమార్, బ్రహ్మయ్య, పాడేగల్ రామాంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, రంగన్న, మహాలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రూ.200 కోట్లతో రాజమండ్రిలో అభివృద్ధి పనులు చేపట్టాం

## అభివృద్ధి యాత్రకు ఏడాది

- కష్టకాలం నుండి అభివృద్ధి బాటలోకి
- ఏడాదిలో అద్భుతమైన పురోగతి సాధించాం
- ప్రజల నమ్మకాన్ని... విశ్వాసాన్ని నిలబెట్టాం-
- ఏడాది ప్రగతి వివరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్







**రాజమహేంద్రవరం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి నగరంలో ఏడాదిలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది సుపరిపాలన పూర్యయిన సందర్భంగా గురువారం మంజీరా ఫంక్షన్ హాలులో కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, నగర ప్రముఖులు, వ్యాపారులు, మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిలో తన అభివృద్ధి యాత్రను ప్రస్తావించారు. నగరాన్ని పర్యాటక, స్పోర్ట్స్, కల్చరల్, ఐటి హబ్ గా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ప్రజలు తనను సుమారు 73 వేలకు పైగాభారీ ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు వారికి ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన చెప్పారు. మహిళల రక్షణకు మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం చేపట్టామని, బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను అణచివేశామని, సారా విక్రయాలపై ఉక్కుపాదం మోపామని, చీకటిలో అల్లరి మూకల ఆగడాలు అరికట్టేందుకు రూ.98 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తున్నామని ఆయన చెప్పారు. మహిళల స్వయం ఉపాధికి 20 మంది మహిళలకు రాపిడో బైక్ లో కోసం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించామని,500 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమం ఇచ్చి మిషన్లు అందచేస్తామని ఆయన తెలిపారు. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నామని, 30 పార్కులను సుందరీకరణ చేసేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టామని, అవినీతి అరికట్టేందుకు కూటమి నాయకులతో కలిసి కృషి పేపరు మిల్లు సీఎస్ఆర్ ఫండ్స్ తో ఆధునిక పరికరాలు అందించామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 128 మందికి రూ.కోటి 75 లక్షలు అందించామని, త్వరలో 70 మందికి రూ. కోటి 30 లక్షలు ఇప్పిస్తామని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని, డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు నిర్వహించామని, తన స్ఫూర్తితో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కొంతమంది ఎమ్మెల్యేలు వారి ప్రాంతంలో డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు ఉచితంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారునగరంలోని కోటిలింగాల పేట ముంపు సమస్య పరిష్కారానికి పేపరుమిల్లు సీఎస్ఆర్ నిధులతో చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. బీసీ వసతి గృహాల్లో మరుగుదొడ్లు మరమ్మతులు చేయించామని, 45వ వార్డులో కమ్యూనిటీ హాలు బాగు చేయిస్తున్నామని, సుమారు రూ. 3.80 కోట్ల సీఎస్సార్ నిధులు ఇంతవరు తీసుకు వచ్చి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. నగరంలో 1000 చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టామని, ఓఎన్జీసీ నుంచి రూ.15 లక్షలు సాధించగలిగానని వాటితో మరో కుట్టు శిక్షణ సెంటర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. కూటమిలోని టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు సహకారంతో ఇవన్నీ పారదర్శకంగా చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభించామని, త్వరలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకారంతో అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. రాజమండ్రి ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని, తమ ఇంట్లో మేయరు, ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యేందుకు ఆశీస్సులు అందచేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలువల పూడిక తీయిస్తున్నామని, దీనివల్ల వర్షం కురిసిన సమయంలో గంటలోపే రోడ్లమీద నీరు లాగేస్తోందని ఆయన అన్నారు. తప్పుచేస్తేసొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాస్, రెడ్డి మానేశ్వరరావు, బుడ్డిగ రాధా, వై శ్రీను, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ, బూరా రామచంద్రయ్య, జామి సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ప్రత్తిపాటి

## రెడ్ క్రాస్ సభ్యులు రక్తదానంపై యువతకు అవగాహన కల్పించాలి



**చిలకలూరిపేట జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల ఎంపీడీవో కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకులు, సొసైటీ సభ్యులతో మాట్లాడిన ఆయన, రక్తదాన ఆవశ్యకతపై యువతకు అవగాహన కల్పించాలని చెప్పారు. రక్తదానాన్ని జీవితంలో కచ్చితంగా చేపట్టాల్సిన ఒక మంచి కార్యక్రమంగా నేటి యువత భావించేలా వారిలో చైతన్యం తీసుకురావాలని ప్రత్తిపాటి నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆయన రక్తదాతలతో మాట్లాడి, వారికి ప్రశంసాపత్రాలు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, ఎమ్మార్వో , టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని రమేష్, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, వజ్జ సింగయ్య, గట్టినేని విజయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలలో పర్యావరణం పై అవగాహన పెంచాలి..తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అమ్మి ఫౌండేషన్ చేపట్టిన మీ పుట్టినరోజున ఒక మొక్క నాటండి" ఉద్యమంలో భాగంగా పేట తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ స్వయంగా మొక్కను నాటి, ఫౌండేషన్ చేపట్టిన ఈ పర్యావరణ పరిరక్షణ ఉద్యమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ప్రజలలో పర్యావరణంపై అవగాహన పెంచాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడు మొక్కలు నాటడాన్ని అలవాటు చేసుకుంటే, మన పట్టణాలు తిరిగి పచ్చగా మారతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రోషన్, ఈశ్వర్, అమ్మి ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ షేక్ అఫ్రోజ్ తో పాటు, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్వేయర్లు, విఆర్ వో లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కొయ్యూరు మండల సీపీఐ నూతన కార్యదర్శిగా సూరిబాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండల సీపీఐ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఉల్లి సూరిబాబు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు మండలంలోని రవాణాపల్లి లో గురువారం నిర్వహించిన సీపీఐ పార్టీ 20 వ మండల మహాసభ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శిలు పొట్టిక సత్యనారాయణ, మాకిరెడ్డి రామినాయుడు ,పార్టీ నాయకులు కొండలరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నిక లో కొయ్యూరు నూతన మండల ప్రధాన కార్యదర్శి గా ఉల్లి సూరిబాబు ను సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. దీంతో పాటు మండల పరిధిలో నూతనంగా 13 మందినీ కార్యవర్గ సభ్యులుగా ఇన్నుకున్నట్టు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, బలోపేతం పై ఈ నూతన కమిటీ నాయకత్వం తగిన కృషి చేయాలని సభ తీర్మానించారు. ఈ మహాసభలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు కనకరాజు, వియ్యపు నానాజీ, పలు ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.

# ఈనెల 20న మండల సర్వసభ్య సమావేశం

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించమని నాతవరం ఎంపీడీవో కె ఉషశ్రీ తెలిపారు ఈ సమావేశానికి నాతవరం మండలం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన వహిస్తారని కావున మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు మరియు మండల స్థాయి అధికారులు అంతా పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె తెలిపారు



# పెద్ద జగ్గంపేట లో అంగన్వాడి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పెద్ద జగ్గంపేట గ్రామంలో జూన్ 12 గురువారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు అంగన్వాడి సెంటర్లో సామూహిక అక్షరాభ్యాసాలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద జగ్గంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ సెక్రెటరీ పైల గోవిందరావు 20 మంది పిల్లలకు పలక బలపం అందజేయడం జరిగింది అనంతరం గ్రామ పెద్దలు అంగన్వాడీ సిబ్బంది కలిసి మూడు సంవత్సరముల దాటిన పిల్లలను అంగనవాడి సెంటర్లో చేర్చాలని వారికి అక్షరాభ్యాసం చేసి వారిని అభ్యసించడం జరిగింది ప్రతి ఒక్కరు అంగన్వాడి సెంటర్లో పిల్లలను పంపించాలని వారి విద్యకు తోడ్పడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ రావు అంకురెడ్డి సన్యాసియా వైస్ సర్పంచ్ బలపాటి సత్తిబాబు వార్డు మెంబర్ డొంక రమణ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇట్టం శెట్టి శ్రీను పిల్లల తల్లిదండ్రులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కౌలు రైతులు దరఖాస్తు చేసుకోండి

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామ రెవిన్యూ పరిధిలో గల కౌలు రైతులు గా దరఖాస్తు చేసుకునే రైతుల నుండి దరఖాస్తులను సేకరిస్తున్నామని స్థానిక వీఆర్వో తెలిపారు రైతులకు సంబంధించిన పత్రములు కౌలు రైతు ఆధార్ కార్డు ఆధార్ కి ఫోన్ నెంబర్ సంబంధిత కౌలు రైతు ఆధార్ ఫోన్ నెంబరు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో కౌలుకు ఇచ్చు రైతు ఒప్పంద పత్రం తీసుకురావాలని ఆయన కోరారు

# ప్రభుత్వ భూమిలోనే సీసీ రోడ్డు వేసేందుకే నిర్ణయించాం

## నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్



**నాతవరం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి నిర్ణయించగా కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం ప్రకారం ఇక్కడ రోడ్డు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కానీ దీన్ని కొంత మంది అడ్డుకుంటున్నారని, తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి

## కళాకారుల సంఘం అధ్యక్షులు అప్పలరాజు డిమాండ్.



**జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలని మన్య సీమ కళాకారుల మండల అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలపై కళాజాత ద్వారా అరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పంచాయతీ గ్రామాలలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో కళాకారులకు రావలసిన సొమ్ము నిలిచిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు కూడా కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం బాధాకరమన్నారు. జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలపై ప్రభుత్వం తరపున గిరిజనులకు అవగాహన పరుస్తూ కళారూపంలో చూపించడం జరిగిందన్నారు. కళాకారులు కేవలం కలనే నమ్ముకుని కుటుంబమంతా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత బకాయి సొమ్ము కళాకారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ఆధాయ వనరుగా ఆర్ అండ్ బి రోడ్డు

## ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ "మొట్టడం రాజబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్ అండ్ బి రోడ్డుపై అక్రమనిర్మాణాల తొలగింపు అధికారులకు ఆధాయ వనరుగా మారిందని,అడుగుకు ఒక రేటు చొప్పున అక్రమనిర్మాణదారుల దగ్గర నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండల డిప్యూటీ తహశీల్దార్ జెడ్పీ గెస్ట్ హౌస్ లో కొయ్యూరు వర్తక సంఘంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతూ,రోడ్డుకు ఇరువైపులా 50,50 అడుగులు అక్రమ నిర్మాణాలను తొలిగించాలి, కానీ సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లతో పాటు కోర్టులను కూడా మేనేజ్ చేస్తానని,50కి బదులు 15 అడుగుల వరకే అక్రమ నిర్మాణాలను తొలిగిస్తానని,అందుకు అడుగుకు ఒక రేట్ ఫిక్స్ చేసినట్లు తెలిసింది,ఒకవైపు కోర్టు ఆదేశాలతో రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలలో అక్రమ నిర్మాణాలను తొలిగిస్తుంటే, కొన్ని మండలాలలో నామమాత్రంగా అక్రమ నిర్మాణాలను తొలగించారు.కొయ్యూరు మండలంలో మాత్రం అధికారులు చేతివాటం మొదలైందని చెప్పడానికి అక్కడి ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణదారులతో మండల డిప్యూటీ తహశీల్దార్,ఇతర అధికారులు గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం,రాత్రుల్లు ఇళ్లలో సమావేశం కావడం,ఆ సమావేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే జరుగుతున్నట్లు ప్రచారం చేయడం ఎంతవరకు నిజమో,కొయ్యూరు డిప్యూటీ తహశీల్దార్ ఇన్ ఛార్జ్ తహశీల్దార్ హోదాలో ఇలాంటి సమావేశాలు పెట్టడం ఎంతో నామోషీ,దీనిపైనా జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి భాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## జోగంపేట పంచాయతీ కోనేరు వేలం పాట

**గొలుగొండ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా మండలంలో జోగంపేట పంచాయతీ కోనేరు వేలం పాట శుక్రవారం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సింహాద్రి బాబు తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ వేలం పాట శుక్రవారం గ్రామం లో కమ్యూనిటీ భవనం వద్ద ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. కాబట్టి ఈ పాట లో పాల్గొనేవారు జోగంపేట గ్రామం కమ్యూనిటీ భవనం వాటర్ ప్లాంట్ వద్ద రావాల్సింది గా కార్యదర్శి సింహాద్రి బాబు పేర్కొన్నారు.

## రొళ్లలో ఏడాది కూటమి పాలన వేడుకలు



**రొళ్ల,జూన్12 (అఖండ భూమి న్యూస్):** రొళ్ల మండలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు బస్టాండ్ కూడలిలో కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాల అమలుపై నాయకులు ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, టిడిపి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,మండల కన్వీనర్ దాసిరెడ్డి, కార్యదర్శి ఈరన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, మడకశిర నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రంగస్వామి ,మడకశిర కోఆర్డినేటర్ రామకృష్ణ, వెంకటేష్ ,భరత్ తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్త్రీ నిధి లోన్లు అందజేత



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** భీమ్ గల్ మండలము మెండోరా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పదం ఆధ్వర్యంలో స్త్రీ నిధి పథకం ద్వారా ఒక్కొక్కరికి రూపాయలు 40 వేల చొప్పున ఇద్దరు లబ్ధిదారులకు 80 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదవాళ్ల కోసం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపడుతుందని భీంగల్ ఎంపీడీవో ప్రజలకు వివరించారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది మహిళా సంఘాలకు ఐకెపి ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదార్లు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సాయం కొరకు మీ గ్రామ సీసీలను గాని లేదా వివో గాని సంప్రదించి స్త్రీ నిధి కింద లోన్ తీసుకొని నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్ భీంగల్ ఐకెపి సీసీలు శ్రీనివాస్, నరేష్,%జూ% ప్రశాంత్ వివో అధ్యక్షురాలు హర్షిని గ్రామ మహిళా సంఘాల సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ కుంట రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## యువకునిడి పై హత్యాయత్నం

ఏకకాలంలో 40 మంది రాడ్డులతో దాడి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నడిరోడ్డు మీద ఉన్న బైకును పక్కకు జరపాలని కారులో ఉన్న యువకుడు చెప్పడమే తప్పైంది.నీ అయ్యా జాగీర అంటూ రాడుతో తలపై కొట్టి కాలు నుజ్జు నుజ్జు అయ్యేలా బుల్లెట్టు బండి ఎక్కించి అమానుషంగా కొట్టిన ఘటన మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..మోర్తాడ్ మండల కేంద్రంలో రాత్రి 9 గంటలకు రొయ్యల సురేష్ (39) వేరే గ్రామంలో పని ముగించుకొని గ్రామంలోని ఒక కిరాణా దుకాణం వద్ద కారు ఆపాడు.ఆ కిరాణా షాప్ వద్ద కారు వెనకాల నడిరోడ్డు మీద ఓ వర్గం యువకులు బుల్లెట్ బండిని ఆపారు. కారుపై వెళ్తుండగా రోడ్డుపై అడ్డంగా ఉన్న బైక్ ను పక్కకు జరపాలంటూ కారు డోరు తీసి సురేష్ వారికి చెప్పాడు.ఈ క్రమంలో నువ్వేంటి చెప్పేదంటూ మొదట ఇద్దరు యువకులు దాడి చేశారు.వెంటనే ఒక వర్గానికి చెందిన సుమారు 40 మంది యువకులు అక్కడకు చేరుకొని తల వెనుక భాగం, వీపు,కడుపు,మూతి మీద తీవ్రంగా కొట్టారు.ఈ దాడిలో నాలుగైదు పండ్లు దెబ్బతిని,పెదవి చిట్లిపోయింది.తీవ్ర గాయాలతో కిందపడిన సురేష్ ఎడమ కాలి పైనుంచి బుల్లెట్ బండి తీసుకెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జు అయ్యింది.కాలు విరిగి కేకలు వేస్తున్న సురేష్ పై ఒక వర్గానికి చెందిన యువకులు దాడి చేసి తీవ్రంగా చితక బదారు.ఈ విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రున్ని ఆర్మూర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.ఒక వర్గానికి చెందిన యువకులు దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు మోర్తాడు పోలీస్ స్టేషన్ లో బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

## పడిగెల్లో ఉన్నత పాఠశాలలో నోట్ బుక్కులు పుస్తకాలు పంపిణి




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నోట్ బుక్స్ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ యాల్ల హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా యాల్ల హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మేం కూడా మన గ్రామం పాఠశాలలో చదివాము పిల్లలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇప్పుడు ఉన్న సమాజంలో చానమట్టుకు పిల్లలు మొబైల్ కి అలవాటు పడి మరియు చెడు అలవాటు పడి ఆడ పిల్లల కంటే చాలా మటుకు వెనుక ఉన్నారని పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్, ఉపాధ్యాయులు నారాయణ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జులై 6న శేరిలింగంపల్లి సిపిఐ నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయండి....

పాలమాకుల జంగన్న పిలుపు




**రంగారెడ్డి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యవర్గ మరియు శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఐ మండల ఆఫీస్ ఇజ్జత్ నగర్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ప్రసంగించారు, జులై 6న జరగబోయే మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ తీసుకునే భవిష్యత్తు కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలు సమావేశం కావాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి టి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చంద్ర యాదవ్ కూనా సుధాకర్ ఏఐటీయూసీ శ్రీరీ లింగంపల్లి మండల అధ్యక్షులు తుపాకుల రాములుగారు నాయకులు ఖాసీం.పరమేశ్.నారాయణ తేజ.రాములు, కొండలు, చంద్రమ్మ తద్రతలు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రప్రగతికి ఇంధనం: మాజీమంత్రి ప్రత్తిపాటి








దేశంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చంద్రబాబు వయసుని లెక్కచేయక శ్రమిస్తున్నారు.

చంద్రబాబు, లోకేశ్ చొరవతోనే రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడులు.

ప్రజలు మరో 15 ఏళ్లపాటు కూటమిప్రభుత్వానికి మద్ధతు పలకాలి.

సుపరిపాలనకు ఏడాది వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్న

**చిలకలూరిపేట జూన్ 12 ( అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రజలు గుండెలపై చేయివేసుకొని ప్రశాంతంగా జీవిస్తున్నారని, అందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వమని, అదే రాష్ట్రప్రగతికి ఇంధనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పట్టణ వ్యాప్తంగా జరిగిన మూడుపార్టీల విజయోవత్సవ వేడుకల్లో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు వీధిసహా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన సంబరాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు.

**చంద్రబాబు, లోకేశ్ ల చొరవ వల్లే రాష్ట్రానికి రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడులు..**

ప్రజల సంతోషం, సంక్షేమంతో పాటు రాష్ట్ర పునరన్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికే వారినాయకత్వంపై ఉన్న నమ్మకం, వారి చొరవ, భరోసాతోనే రూ.9.70లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఒక్క ఏడాదిలో ఏ ముఖ్యమంత్రి ఇంతభారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించలేదన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో, రాష్ట్రంలోని జనసేన, బీజేపీ శ్రేణుల తోడ్పాటుతో చంద్రబాబు రాష్ట్రప్రగతికోసం ఎంతో కృషిచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**తల్లికి వందనంతో 67,27,164 మంది విద్యార్థులకు మేలు**

ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భాన్ని పురస్కరించుకొని నేటినుంచే తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి, 67,27,164 మంది విద్యార్థులకు మేలుచేసేలా నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పథకంలో భాగంగా తమ బిడ్డల చదువుల కోసం తల్లుల ఖాతాలకు రూ.8745కోట్లు జమచేయనున్నారన్నారు. ఇప్పటికే సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్నాక్యాంటీన్ల ఏర్పాటు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ సహా అనేక పథకాల్ని అమలు చేశారన్నారు. ఈ నెల 21 నుంచి అన్నదాతా సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాకు తొలివిడతగా రూ.7వేల ఆర్థికసాయం అందించనున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఆగస్ట్ 15న ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి అన్నిచర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని, ప్రభుత్వ పనితీరు చూసి తట్టుకోలేని కొందరు స్వార్థపరులు చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ప్రత్తిపాటి సూచించారు.

**జగన్ భూతం కుట్రలు..కుయుక్తుల్ని ప్రజలు తిప్పికొట్టాలి**

జగన్ భూతం రాష్ట్రప్రగతిని... ప్రజల సంతోషాన్ని జీర్ణించుకోలేకపోతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ భూతం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు వైసీపీ కుయుక్తులు, కుట్రలను తిప్పికొట్టాలని, లేకుంటే రాష్ట్రం మరలా దారుణమైన పరిస్థితుల్లోకి వెళ్తుందని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రజలు 15 ఏళ్లపాటు కూటమిప్రభుత్వానికే మద్ధతుపలకాలి..**

చంద్రబాబు ఆలోచనల్ని, దూరదృష్టిని ప్రపంచమే కొనియాడుతోందని, ప్రధాని మోదీ కూడా మన ముఖ్యమంత్రిని అభినందించడం ఆయన పనితీరుకు నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు. దేశంలోని అత్యంత అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రుల్లో మన నాయకుడు ఒకరని, 75 ఏళ్లవయసులో ఆయన అవిశ్రాంతంగా రాష్ట్రంకోసం పనిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల కలయిక, వారి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలపడమే చంద్రబాబు ఏకైక లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. మరో 15 ఏళ్ల పాటు రాష్ట్రంలో కూటమిప్రభుత్వమే అధికారంలో ఉండాలన్న గట్టి పట్టుదలతో ప్రజలు ప్రజాప్రభుత్వానికి తమమద్ధతు తెలియచేయాలని ప్రత్తిపాటి కోరారు. కూటమిప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకొని నేడు విజయోత్సవ కార్యక్రమాలు చేపట్టిన అన్నిపార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు, గ్రామ స్థాయి వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాధన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మికత వ్యతిరేక






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** సాధన సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు కార్యక్రమం సందర్భంగా భీమ్గల్ మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి మహిళసంఘం %జూ%గారు, అధ్యక్షురాలు,అలగే మహిళ సింబంది పాల్గొన్నారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ సాధన సంస్థ నిరీక్షణ బాల కార్మిక వ్యవస్థనీ ఎలా నిర్మూలించాలని అలాగే పిల్లలు పనిచేయడం వల్ల వచ్చే సమస్యల గురించి వారి శరీర ఎదుగులపై ప్రభావితం చూపితుందని అలాగే అనారోగ్య సమస్యలు మానసికంగా ఒత్తిడికి గురవతారని వివరిచ్చారు. బాల్య వివాహలను చేయడం వల్ల కలిగే నష్టాలను భవిష్యత్తు లో పిల్లలపై ఎలాంటి సమస్యలు వస్తాయో తల్లిదండ్రులు గమనించాలని వివరించారు. బాల్య వివాహలపై, బాల కార్మికులపై, బాలలపైన జరుగుతున్న హింసలపైన, బాలల అక్రమ రవాణాపై బాలల హక్కుల పైన సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ తెలియజేశారు. బాల్య వివాహాలు జరిగినట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 1098 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. సైబర్ క్రైమ్స్ వల్ల జాగ్రత్తగా ఉండాలని లాటరీ పొందరని ఓటీపీ లు చెప్పుమాంటే చెప్పవద్దని, లింక్స్ ఓపెన్ చేయవద్దని దాని ద్వారా మోసపోయి నష్టాల బాట పడతారని డబ్బులు పోగొట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, ఒకవేళ డబ్బు పోగొట్టుకుంటే సైబర్ క్రైమ్స్ నెంబర్ 1930 కి సంప్రదించాలని ప్రజలకు సూచించారు. మహిళ సంఘం %జూ% రత్నాకర్ గారు మాట్లాడుతూ ప్రతీ పిల్లవాడు సమాజంలో ఎలా మసులుకోవాలో నేర్పించడం తల్లుల బాధ్యత అని తెలుపుతూ.సోషల్ మీడియా వల్ల పిల్లలు జాగ్రత్తగా ఉండాలని తల్లులు వారి పిల్లలని గమనిస్తూ ఉండాలని చెప్పారు. ఈ బాల కార్మికా వ్యవస్థనీ నిర్ములించలానే ఉద్దేశ్యంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో %జూ% గారు మహిళ సింబంది సాధన సంస్థ సి.యస్.ఎం నిరీక్షణ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 13వ తేదీన బెలుం గుహల్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ సమష్టి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ, జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల స్థలాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈ నెల 14వ తేదీన ఉ.7గం.ల నుండి ఉ.8.గం.ల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని యోగ మాస్టర్ ట్రైనర్స్ కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేశ ప్రధాని దేశం మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారని... అయితే మన రాష్ట్రంలోనే లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు చేసినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండలం, నియోజకవర్గ హెడ్ క్వాటర్స్ లో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్, డిఎస్డిఓ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ కు సంబంధించి 8 లక్షల రిజిస్ట్రేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 7.54 లక్షల రిజిస్ట్రేషన్ పూర్తయిందని పెండింగ్లో ఉన్న 46వేల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ నెల 14, 21వ తేదీలలో జరిగే కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులందరినీ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసి వారికి శిక్షణ ఇచ్చి 14వ తేదీన యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడా యోగంద్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరినీ ఉత్తేజ పరచి ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## తెలుగు, ఆంగ్ల, హిందీలో యోగపై పాట
# రూపొందించిన వారికి నగదు బహుమతి



జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల కలెక్టరేట్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** యోగా సంగీత విభావరికి సంబంధించి తెలుగు, హిందీ, ఆంగ్లంలో పాటను రూపొందించిన వారికి లక్ష రూపాయలు నగదు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో యోగ నిర్వహణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పాటను రూపొందిస్తే ఉత్తమ పాట రచయితకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. యోగ క్రియలపై శ్రద్ధ,ఆసక్తి ఉన్న వ్యక్తులు తెలుగు, హిందీ, ఆంగ్లంలలో పాటను రూపొందించాలన్నారు. జిల్లాలో స్థాయిలో ఎంపికైన పాటలను రాష్ట్రానికి పంపడం జరుగుతోందన్నారు. అందులో మొదటి స్థానం సాధించిన వారికి లక్ష రూపాయల మేరకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో ఉన్న వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఈనెల 16వ తేదీ పదివేల మందితో యోగ నిర్వహణ

సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల టౌన్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, డిఎంహెచ్ఓ, డిఎస్డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అపరిచితుల మాటలు నమ్మొద్దు

నగరపాలక ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి



**కర్నూలు కార్పొరేషన్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** నగరంలో అపరిచిత వ్యక్తులు వాణిజ్య షాపుల వద్దకు వచ్చి, ఏవేవో పత్రాలు తీసుకోవాలంటూ నగదు అడిగి ఇచ్చే ఎటువంటి పత్రాలను వ్యాపారస్తులు తీసుకోరాదని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత కొన్ని రోజులుగా నగరంలో కొంతమంది అపరిచిత వ్యక్తులు వ్యాపార షాపులకు ఫలానా పత్రం తప్పనిసరి అని, నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించాలని, తొందరపడి ఎవరికీ నగదు ఇచ్చి మోసపోవద్దని ప్రజా ఆరోగ్య అధికారి కోరారు.

# 'పనులను వేగవంతం చేయండి'

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

ఆశోక్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పరిశీలన









**కర్నూలు కార్పొరేషన్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** నగరంలో ప్రాధాన్యమున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆశోక్ నగర్ రైల్వే అండ్ బ్రిడ్జి వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా సాధ్యమైనంత త్వరగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అశోక్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రూ.25 లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఇటీవలే రాష్ట్ర మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన చేశారన్నారు. వీటిని అత్యవసర పనిగా భావించి అధిక ప్రాధాన్యతనిచ్చామని, పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. వర్షం పడినప్పుడు ఎప్పటికప్పుడు వర్షపునీరుని తొలగిస్తున్నామని, నిలవకుండా శాశ్వత చర్యలు సైతం తీసుకుంటున్నామని, పనులు పూర్తి అయ్యేవరకు ప్రజలు సంయమనం పాటించి నగరపాలకకు సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ చేసిన 604 ( విలువ రూ.1 కోటి 30 లక్షలు )
# మొబైల్ ఫోన్లను బాధితులకు అందించిన అడిషనల్ ఎస్పీ
















కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా...

**కర్నూలు క్రైమ్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం. http://Kurnoolpolice.in/mobiletheft లింకును క్లిక్ చేసి , సెల్ ఫోన్లు పోగోట్టుకున్న బాధితులు ఆ మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయండి. ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తాం... ఎలాంటి రుసుము లేదా ఫీజు గాని ఉండదు. http://Kurnoolpolice.in/mobiletheft పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కరోజే 54 మొబైల్ ఫోన్లు రికవరి చేసిన కర్నూలు సబ్ డివిజన్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు కు ప్రశంసాపత్రం అందజేసిన ... అడిషనల్ ఎస్పీ. గురువారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 604 మొబైల్ ఫోన్లను కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ని మినీ కాన్ఫరెన్స్ హాల్లో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈ రోజు కర్నూలు పోలీసులు రెండవ విడతలో 604 ( విలువ రూ. 1 కోటి 30 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరి చేశారన్నారు. ప్రజలు మొబైల్స్ పొగోట్టుకోకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పోలీసులు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల ఓటిపిలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరికి ఇవ్వకూడదని, సైబర్ నేరాల పడకుండా ఉండాలన్నారు. ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. మొబైల్ లో మనకు సంబంధించిన పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు http://Kurnoolpolice.in/mobiletheft వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ IME వివరాలు తెలియజేస్తే సెల్ ఫోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఎలాంటి రుసుము ఉండదు, ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని అడిషనల్ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా తెలిపారు. సెల్ ఫోన్ పొగోట్టుకున్న బాధితులకు మొబైల్స్ రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీకి, అడిషనల్ ఎస్పీకి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

1) ఎర్రి స్వామి - చిప్పగిరి .

2024 డిసెంబర్ లో నా మొబైల్ పోగొట్టుకున్నాను. యూట్యూబ్ లో చూసి కర్నూల్ పోలీసు వెబ్సైట్లో ఆన్లైన్ చేయడం జరిగింది. మొబైల్ దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

2) రవితేజ %-% ఆస్పరి.

2024 అక్టోబర్ లో మొబైల్ పోయింది, పాల వ్యాపారం, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాను. నెల రోజులు కష్టపడితే వచ్చే రూ. 15 వేలతో మొబైల్ తీసుకున్నాను. నా భార్య గర్భవతిగా ఉండిందని చాలా ఏడ్చిందని ఇప్పుడు మొబైల్ దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

3) ముఖేష్ %-% ఆదోని

ఆదోని లోని ఆదిత్య నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు నా మొబైల్ పోగొట్టుకున్నాను. మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

4) లింగరాజు %-% కర్నూలు టౌన్.

జనవరి 12వ తేదీ న గ్రౌండ్ లో ఉన్నప్పుడు మొబైల్ పోయింది. కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో బీఎడ్ చదువుతున్నాను. మొబైల్లో ఆన్లైన్ క్లాసెస్, ఎగ్జామ్స్ రాసేవాడిని. కర్నూల్ త్రీ టౌన్ లో వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసి , మీ సేవలో అప్లై చేయడం జరిగింది. నా మొబైల్ దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

5) జనార్ధన్ - కర్నూల్ .

మ్యారేజ్ బ్యూరో నడుపుతున్నాను. 20 వేల ఫోన్ నెంబర్లు నా మొబైల్ లో ఉన్నాయి. ఈఎంఐ లో నా కుమారుడు మొబైల్ కొనుగోలు చేసి ఇచ్చాడు. కర్నూల్ పోలీస్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేయడంతో ఈ మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు సబ్ డివిజన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు ఒక్కరోజే 54 మొబైల్ ఫోన్లు రికవరి చేసినందుకు అడిషనల్ ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూల్ ఇంచార్జి డిఎస్పి శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, నాగరాజరావు, రామయ్యనాయుడు, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పాల్గొన్నారు.

## జూన్ 21 వ తేదీన జిల్లా వ్యాప్తంగా
# అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జూన్ 14 వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరితో యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలి

జూన్ 17వ తేదీ న 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా










**కర్నూలు టౌన్ జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** జూన్ 21 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం యోగాంధ్ర నిర్వహణపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర నిర్వహణ లో భాగంగా రిజిస్ట్రేషన్ చేయడంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించామన్నారు.. రిజిస్ట్రేషన్ చేసిన పౌరులను ట్రైనర్ లకు మ్యాపింగ్ చేయడంలో 91 శాతం పురోగతి సాధించామన్నారు.. ఆలూరు, ఆదోని మున్సిపాలిటీ, సి.బెళగల్ మ్యాపింగ్ చేయడంలో వెనుకబడి ఉన్నారని, యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆలూరు, సి.బెళగల్ ఎంపిడిఓ లను, ఆదోని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..పౌరులకు శిక్షణ కార్యక్రమాలు ఇచ్చిన వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయడంలో కూడా ఆలూరు ఎంపిడిఓ, ఆదోని మున్సిపల్ కమిషనర్ వెనుకబడి ఉన్నారని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వేదికల గుర్తింపు, ట్రైనింగ్, ర్యాలీలు నిర్వహించడం తదితర అంశాలపై ప్రతి రోజు సమీక్షించుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 10 లక్షల 65 వేల మంది పాల్గొననున్నారన్నారు..ఇందులో భాగంగా జూన్ 14 వ తేదీన రిహార్సల్ గా మాస్ డెమాన్స్ట్రేషన్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరూ పాల్గొనేలా చూడాలన్నారు. వేదికల్లో గ్రీన్ మ్యాట్,తాగునీరు,.మెడికల్ కిట్స్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటుచే యాలని కలెక్టర్ ఆదేశించారు.. యోగా కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జూన్ 17వ తేదిన 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో నిర్వహించే యోగా కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు కలెక్టర్ కు వివరించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో
# బలోపేతం చేయండి వైయస్ షర్మిల

షర్మిలను కలిసిన వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా..



**వెల్దుర్తి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషాతో అన్నారు. బుధవారం కర్నూల్ కు వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హితువు పలికారు. వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఫ్లవర్ బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ..





**వెల్దుర్తి జూన్ 12 (అఖండ భూమి న్యూస్):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చేయూత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా డొక్కా సీతమ్మ సన్న బియ్యం మధ్యాహ్నం భోజనం పథకాన్ని సందర్శించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్టును విద్యార్థులకు అందించడం జరిగింది అలాగే ఎన్ఎంఎంఎస్ ముగ్గురు విద్యార్థులు మా బునిసా దేవిక భాను శ్రీకాలర్ షిప్ సెలెక్ట్ అయినందుకు అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్జి జ్ఞానేశ్వర్ గౌడ్ స్కూల్ హెచ్ఎం చంద్రవాతి విద్యా కమిటీ చైర్మన్ దాది పోగురాజేష్ జ్యోతిరావు పూలే ఎస్ఎంసి చైర్మన్ నాగ సురేంద్ర .సిద్ధినగట్టు వెంకటేశ్వర్లు.నాయకంటి హరి సౌల్ రాజు .చైతన్య .హమీద్ .దిను సుధాకర్ నాయుడు పాల్గొనడం జరిగింది

# కక్ష రాజకీయాలపైనా కమిషన్!

'సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు' అన్నారు మన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన అంతేవాసులమని చెప్పుకొనే రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో మాత్రం ఆ స్పృహ అడుగంటింది. ప్రస్తుతం రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నవారు మరీ దారుణం. తాము ఏ ప్రాజెక్టు కట్టారో, కనీసం కట్టాలనుకుంటున్నారో కూడా వారు చెప్పలేరు. కానీ, ప్రపంచ మన్ననలందుకున్న కాళేశ్వరంపై మాత్రం కక్ష కట్టారు. తెలంగాణ జలభాండాన్ని ధ్వంసం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కోసం తపస్సు చేసిన అపర భగీరథునిపై అభాండాలు వేయడానికి ఉరుకులాడుతున్నారు. ఆ మేరునగ ధీరుని మీద బురద జల్లడానికి ఎగిరెగిరి ఎల్లెంకల పడుతున్నారు. కాళేశ్వర రూపశిల్పి కీర్తిభానుడి ధగధగలను అరచేతితో అడ్డుకోవాలని ఆరాటపడుతున్నారు. ఎనభై వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ అవాకులూ చవాకులూ పేలినవారు ఇప్పుడు నిగ్గుతేలిన నిజాలపై కమిషన్లు వేస్తూ సాధింపులకు పాల్పడుతున్నారు. వేధింపులకు బరితెగిస్తున్నారు. ఔను నిజమే. కమిషన్ వేయాల్సిందే. వేస్తే గీస్తే బనకచర్ల మీద వేయాలి. తెలంగాణ నీటిని ఎక్కడెక్కడికో ఎగరేసుకుపోవాలనే చంద్రబాబు కుట్రలపై వేయాలి. ఆ బాబు తాబేదారుగా తలలూపుతున్న వారి గుట్టురట్టు చేయాలి. గోదారి గంగను ఓట్ల సేద్యానికి పారించాలనుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎత్తుగడల రంగుతేల్చాలి. సీఎం రేవంత్ రెడ్డి వంటివారు తెలంగాణను మరోసారి జలదోపిడీకి బలిచేసేందుకు ఆడుతున్న నాటకాలను కడిగిపారేయాలంటే ఓ కమిషన్ వేయాల్సిందే. కంట్లో నలుసు పడిందని కనుగుడ్డు పెరికివేస్తామా? ముల్లు దిగిందని కాలునే నరికివేస్తామా? పిల్లర్ కుంగిందని కాళేశ్వరాన్ని పడావుపెట్టి నీటి భరోసాను నీరుగారుస్తున్న నీతిమాలినతనంపై కమిషన్ వేయాలి. కేవలం కేసీఆర్‌పై ప్రతీకారంతో రగిలిపోతూ రాష్ట్ర ప్రయోజనాలకే ముప్పు తెస్తున్న రాజకీయ దిగజారుడుపై కమిషన్ వేయాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రాజెక్టులు మారవు. వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కట్టింది రాజకీయ వికృత క్రీడలో వాటిని పావులుగా వాడుకోవడానికి కాదు. ఈ విజ్ఞత కొరవడటంపై కమిషన్ వేయాలి. కాంగ్రెస్‌లో మహామహులు అంతరించి కమిషన్ 'కన్నప్పలు' మాత్రమే మిగిలారు. రాష్ట్ర మంత్రులే దీనిపై గొంతు విప్పుతున్నారు. ఈ కమీషన్ల రాజ్యంపై ఓ కమిషన్ తప్పకుండా వేయాల్సిందే. గల్లీ నుంచి ఢిల్లీ దాకా చేతులు మారుతున్న సూట్‌కేసుల కమీషన్ కక్కుర్తిని బట్టబయలు చేయాలి. కేసీఆర్ కట్టిన మహా జలనిధికి ఓ చిన్న చిల్లు పడింది. ఆ చిల్లును చిటుక్కున మూసేసి ప్రజలకు నీళ్లు అందిస్తే సరిపోతుంది. కానీ, అలా చేస్తే కేసీఆర్ ప్రాజెక్టు సరైనదే అని ఒప్పుకొన్నట్టవుతుంది. అందుకే ప్రాజెక్టుపై బురద జల్లాలి. దాన్ని ఓ మిషన్‌లా చేపట్టి, నిలబెట్టి, రాష్ట్రానికి అఖండ జలకళను సంతరించిన భగీరథంపై బట్టకాల్చి మీదేయాలి. ఇదీ యావ. ఇందుకు వారు ఎంచుకున్న మార్గం విచారణ కమిషన్. మంచిదే. నిజం వందోసారి చెప్పినా నిజమే. బంగారం మసిగుడ్డలో కట్టినా బంగారమే. రంగు మారదు. హంగు మారదు. ఏ కమిషన్ గీటురాయి మీద గీసి చూసుకున్నా నిగ్గు తేలుతుంది. మరి కాంగ్రెస్ ప్రాజెక్టుల మాటేమిటి? తెలంగాణకు పైసా పనికిరాని, ఏ మాత్రం ప్రయోజనకరంగా ఉండని ఎస్సారెస్పీ వంటి నిరర్థక ప్రాజెక్టులు కట్టిన నిర్వాకం సంగతేమిటి? శ్రీశైలం ఎడమగట్టున నిర్మించిన సపోర్టు డ్యాం ఉపయోగంలోకి రాకుండానే కూలిపోవడంతో వందకోట్లు కృష్ణార్పణం కావడంపై కమిషన్ వేయాలి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శవాలతో సహా చిక్కుకుపోయిన భారీ యంత్రాలను బయటపడేసేందుకు కమిషన్లు వేద్దామా? కమిషన్ల మీద కమిషన్లు వేసి కూపీలు లాగుదామా? పొరుగు నీటి దోపిడీకి సంచులు మోసిన 'జీ హుజూర్-జోహుకుం' తందానాల నిగ్గు తేలుద్దామా?

## ఎరుపు, తెలుపు.. రెండింటిలో
# ఏ రంగు ఉల్లిపాయలను తింటే మంచిది..?



ఉల్లిపాయలు లేకుండా అసలు ఎవరూ వంట చేయరు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటారు. రోజూ చేసే కూరల్లో ఉల్లిపాయలు కచ్చితంగా ఉండాల్సిందే. కొందరు ఉల్లిపాయలను రోజూ పచ్చిగానే తింటుంటారు. మజ్జిగతో రైతా వంటివి చేస్తే పచ్చి ఉల్లిపాయలను కట్ చేసి వేస్తారు. ఇంకా అనేక విధాలుగా ఉల్లిపాయలను ఉపయోగిస్తారు. అయితే మనకు మార్కెట్‌లో రెండు రకాల ఉల్లిపాయలు లభిస్తాయన్న సంగతి తెలిసిందే. ఒకటి ఎర్ర ఉల్లిపాయలు కాగా రెండు తెల్ల ఉల్లిపాయలు. చాలా మంది రెండు రకాల ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే ఆరోగ్యం విషయానికి వస్తే ఏవి ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి..? వేటిని వాడితే మనకు మిక్కిలి ప్రయోజనం కలుగుతుంది..? అని చాలా మందికి సందేహాలు ఉంటాయి. దీనికి పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం

**ఎర్ర ఉల్లిపాయలు..**

ఎర్ర ఉల్లిపాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఉల్లిపాయలకు ఎరుపు రంగు వస్తుంది. ఆంథోసయనిన్స్ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బ్లూబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, ఎరుపు రంగు క్యాబేజీ, ఎరుపు రంగులో ఉండే ఇతర కూరగాయలు, పండ్లలోనూ ఉంటాయి. ఆంథో సయనిన్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుండెను రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఎరుపు రంగు ఉల్లిపాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండెకు ఎక్కువగా మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**తెల్ల ఉల్లిపాయలు..**

తెలుపు రంగు ఉల్లిపాయల్లో క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. తెల్ల రంగు ఉల్లిపాయలను తినడం వల్ల ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. అయితే ఈ రెండు ఉల్లిపాయలు వేటికవే ప్రత్యేకమైనవి. నిర్దిష్టంగా ఒకే రకానికి చెందిన ఉల్లిపాయలను తినాలని చెప్పలేమని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే రెండు రకాల ఉల్లిపాయలను తినాల్సిందేనని వారు అంటున్నారు. అందుబాటులో ఉన్న రకాన్ని బట్టి తినవచ్చని వారు సూచిస్తున్నారు.

**వేటిని తినాలి..?**

ఉల్లిపాయలను పచ్చిగా తింటే అనేక పోషకాలను పొందవచ్చు. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఏ రకం ఉల్లిపాయలు అయినా సరే ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ పచ్చిగా తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అనేక రకాల బి విటమిన్లు కూడా ఉల్లిపాయల్లో ఉంటాయి. కనుక ఎరుపు లేదా తెలుపు ఎవరికి ఇష్టం వచ్చిన రంగులో ఉన్న ఉల్లిపాయలను అయినా సరే తినవచ్చు. రెండింటి వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి.

## కాఫీలు, టీలు అతిగా తాగుతున్నారా?..
# ఈ సమస్యలు తప్పవు!



వర్షాకాలం వచ్చేస్తున్నది. చల్లగా చిరుజల్లులు పడుతూ ఉంటే.. వేడివేడిగా కాఫీనో, చాయో తాగాలని మనసు ఉవ్విళ్లూరుతుంటుంది. అప్పటికే ఉదయం సాయంత్రం కాఫీ/టీ తాగే అలవాటు ఎలాగూ ఉంటుంది. ఈ క్రమంలో రోజుకు ఐదారు సార్లయినా ఉష్ణోదకం.. ఉదరంలోకి చేరిపోతుంది. అయితే, ఇలా అతిగా కాఫీలు, టీలు తాగడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. తగిన మోతాదులో తీసుకుంటే.. కాఫీలు, టీలతో శరీరానికి మేలే జరుగుతుంది. కానీ, మోతాదు మించితే మాత్రం.. ఆరోగ్యానికి చేటు తెస్తుంది. రోజుకు రెండుసార్లకు మించి తాగితే.. మధుమేహంతోపాటు ఊబకాయం బారినపడే ప్రమాదం కూడా ఉన్నది. టీ, కాఫీల్లో ఉండే సుక్రోజ్.. కాలేయం, కండరాలు, చిన్నపేగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఇప్పటికే పలు పరిశోధనలు తేల్చాయి కూడా. ఇక రోజుకు ఐదారు కప్పులు లాగిస్తే.. ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందట. కడుపు ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, నిద్ర సమస్యలు, ఆహారం జీర్ణం కాకపోవడం లాంటి సమస్యలూ తలెత్తుతాయట. శరీరానికి అధిక క్యాలరీలు అంది, శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా ఉన్నది. అంతేకాకుండా.. రోజువారీగా శరీరంలోకి వెళ్లే కెఫిన్ స్థాయిలు 300 ఎంపీ మించి ఉండకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజన సమయంలో టీ, కాఫీలు తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదట. తిన్న తర్వాత టీ, కాఫీ తాగితే.. ఆహారం త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనె కరిగిపోతుందని చాలామంది భావిస్తారు. కానీ, అది అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. ఇక పరగడుపున టీ, కాఫీలు తాగడం కూడా మంచి అలవాటు కాదు. అల్పాహారం చేసిన తర్వాతే తాగాలని సలహా ఇస్తున్నారు.

# మన ఆరోగ్యం కొరకే యోగా...









### జూన్ 17న 5 వేల మందితో యోగా...
### కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు...

కర్నూలు ప్రతినిధి జూన్ 12 (అఖండ భూమి న్యూస్): యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు. గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే వారి సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించుకున్నామని, ఈ నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమంలో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు. జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాల లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ కైప పద్మ లతారెడ్డి తెలిపారు. మొట్టమొదట జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సీఈఓ జడ్పీ, సీఈవో సెట్కూర్, టూరిజం అధికారి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు. ఆయుష్ డాక్టర్ ప్రసాద్ యోగ విన్యాసాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జిల్లా యోగా అసోసియేషన్ చిన్నారులు అడ్వాన్స్ యోగా , ఆర్టిస్టిక్ పెయిర్ యోగా ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిఎస్పి రాఘవేంద్ర ఆచారి, జిల్లా టూరిజం అధికారి విజయ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల, ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ , రాష్ట్ర యోగ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అవినాష్, ,జిల్లా ఆయుష్ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ లు కైప పద్మలతా రెడ్డి,నిలోఫర్, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

# ఏదీ.. రాజీవ్ యువ వికాసం?



'ఇగురం గల్ల పనోడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలిపోయిందట..' రేవంత్ సర్కార్ పని గూడ అచ్చం గట్లనే ఉన్నది. 'మంచి తరుణం మించిన దొరకదు. ఇదే మహదవకాశం. దరఖాస్తు చేసుకోండి. డబ్బులు తీసుకోండి' అన్నట్టుగా బాకాలూది మరీ ప్రచారంచేసిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయింది. యువ వికాసందరఖాస్తులను హోల్డ్‌లో పెట్టాలని రేవంత్ సర్కార్ కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేయడమే అందుకు తాజా ఉదాహరణ. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం యూనిట్లను పొందినవారు వాటిని తిరిగి అమ్ముకునే అవకాశం ఉన్నదని, అసలు సిసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఈ యూనిట్లపై పునరాలోచన చేయాలని ప్రభుత్వం సూచించింది. రాజీవ్ యువ వికాసం అమలుపై మళ్లీ విధివిధానాలను రూపొందిస్తామని, అప్పటివరకు ఎవరికీ ఎలాంటి యూనిట్లు కేటాయించవద్దని పేర్కొన్నది. అంటే 'మేం పథకాన్ని అమలు చేయడానికి సిద్ధంగానే ఉన్నాం కానీ, తెలంగాణ ప్రజలే దొంగలు' అన్నట్టుంది ఈ పార్టీ వైఖరి. కానీ, వాస్తవానికి అసలు విషయం ఏమంటే రేవంత్ వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది. ఆదాయం పడిపోయింది. పథకం అమలుకు పైసల్లేవు. కనీసం దాన్ని ప్రారంభించే పరిస్థితి కూడా లేదు. అందుకే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను.. కాదు కాదు, యువతను దొంగల కింద లెక్కగట్టింది. సాధారణంగా ఏ పథకం రూపొందించినా.. ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఆ పథకాన్ని ప్రారంభిస్తున్నారు? అనర్హులు పథకాన్ని దుర్వినియోగం చేయకుండా ఎలాంటి నిబంధనలు పెట్టాలి? పథక అమలుకు నిధుల సమీకరణ ఎట్లా?.. ఇవన్నీ ఆలోచించుకున్న తర్వాతనే పథకాన్ని ప్రకటిస్తారు. కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. సోనియా గాంధీ కుటుంబానికి తాను వీర విధేయుడినని ప్రకటించుకునేందుకు 'రాజీవ్ యువ వికాసం' పేరుతో ముందుగా అట్టహాసంగా ఆ పథకాన్ని ప్రకటించేశారు. రూ.50,000, రూ.1,00,000, రూ.3,00,000, రూ.4,00,000.. ఇలా 4 స్లాబ్‌లు పెట్టి ఎంత మంది దరఖాస్తు పెట్టుకుంటే అంతమందికి పథక ఫలాలు అందుతాయని మం త్రులు గొప్పగా చెప్పారు. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 నుంచే లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తామని సర్కార్ గప్పాలు కొట్టింది. తీరా అమలుకు వచ్చేసరికి, అర్జీదారులు పెట్టుకున్న దరఖాస్తులను చూసి రేవంత్ సర్కారు బెంబేలెత్తిపోయింది. 16.23 లక్షల మంది యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరైంది. మొదట రూ.50 వేల లోపు యూనిట్ల వాళ్లకే చెక్కులు అందజేస్తామని ఓ మంత్రి ప్రకటించారు. ఆ ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తడంతో లేదు, లేదు.. జూన్ 2న పథకాన్ని ప్రారంభించి అక్టోబర్ కల్లా విడుతల వారీగా చెక్కులిస్తామని మరో మంత్రి ఆయన ప్రకటనను కప్పిపుచ్చారు. గత జూన్ 2 నాటికి చెక్కులు అందించాల్సిన లబ్ధిదారుల జాబితా కూడా సిద్ధమైంది. ఎల్లుండి పథకం ప్రారంభం అనగా.. ఎమ్మెల్యేల సిఫారసులతో అనర్హులు కూడా లబ్ధిదారుల జా బితాలో చేరినట్టు ప్రభుత్వానికి తెలిసిందట. దీంతో వెనక్కి తగ్గింది. 'ఈ పథకం అమలు విధానంపై పునరాలోచన చేస్తాం' అని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగును పడేసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే చెప్పింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించిన కాంగ్రెస్, తాను అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత ప్రకటనలను ప్రజలు, నిరుద్యోగులు గమనిస్తూనే ఉన్నారు. ఎంతో ఆర్భాటంతో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. ఉద్యోగాల కల్పన అటుంచితే కనీసం స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు తీసుకుందామన్నా యువతను మోసగాళ్లుగా చిత్రించి కాంగ్రెస్ ఆ పథకాన్ని కూడా ఆపేయడం ఆక్షేపణీయం. ఎంతో తెలివితో ఆలోచించే తెలంగాణ యువత ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నాటకాలను గుర్తించాలి. 'ఒడ్డెక్కే దాన్క ఓడ మల్లన్న ఒడ్డు దాటినాక బోడ మల్లన్న' అనే రీతిలో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సరైన సమయంలో, సరైన రీతిలో బుద్ధి చెప్పాలి.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి



హైదరాబాద్: అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. (%ఎవస్త్రమ్ఘుఎశ్రీవ స్త్రతీఖుట్అఅస్త్ర ^వఎష్ట్రఅశీశ్రీశీస్త్రవ%) అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది. కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు. ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు. మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559